దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ


సెల్ నెం. 9949010118
నందన్ ఎలక్ట్రానిక్స్
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కెమెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ
Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05
UNICAM SYSTEMS | CP PLUS enhancing vision | Panasonic | HIKVISION

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 210 | ది. 26-10-2025 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 210 | Date : 26-10-2025 | Sunday | Pages : 8 | Rs.1/- |

## మొంథా తుఫాన్ వస్తోంది..
# అప్రమత్తంగా ఉండండి

వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్‌తో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్

- ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకూడదు
- ముందస్తు జాగ్రత్త చర్యలతో తక్షణం సన్నద్ధమవ్వండి
- అత్యవసర సేవలకు ఆటంకం లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలి
- జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



**అమరావతి,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** రాష్ట్రానికి 'మొంథా' తుఫాను పొంచివున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'మొంథా' తుఫాన్ రాష్ట్రంపై ఈనెల 26, 27, 28, 29 తేదీల్లో తీవ్ర ప్రభావం చూపించనుందని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేయడంతో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. ప్రధానంగా ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో 'మొంథా' తీవ్ర తుపానుగా మారి తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ దీని ప్రభావం ఉంటుందని... 80 నుంచి 100 మి.మీ. మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వరదల నుంచి ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ఇప్పటి నుంచే సన్నాహక చర్యలు సమగ్రంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ తుఫాన్ రక్షణ చర్యలకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని... తగిన వనరులతో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. తీరప్రాంత ప్రజలకు తుఫానుపై అవగాహన కల్పించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అవసరమైతే విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని చెప్పారు. అన్ని ప్రధాన, మధ్య తరహా రిజర్వాయర్లలో నీటిమట్టాలను పర్యవేక్షించి నీటి విడుదల శాస్త్రీయంగా జరపాలన్నారు. రియల్ టైమ్‌లో వచ్చే సమాచారాన్ని తక్షణం ప్రభుత్వ యంత్రాంగంలోని కింది స్థాయి వరకు తీసుకువెళ్లాలని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. కాకినాడలో హాస్పిటల్ ఆన్ వీల్స్ సేవలను ప్రారంభించాలని సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు అన్నీ అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, సివిల్ సప్లైస్ వంటి అత్యవసర సేవలు నిరంతరం కొనసాగేలా చూడాలని నిర్దేశించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ఇన్‌ఛార్జ్ అధికారులను నియమించి, తుఫాను నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# కమ్యూనిస్టులే దేశానికి ప్రత్యామ్నాయం

- వందేళ్ళ పోరాట స్ఫూర్తితో వేగవంతమైన అడుగులు...
- ప్రజల గుండెల్లో ఎప్పటికీ ఎర్రజెండాకు చెరగని ఆదరణ...
- పార్టీ పూర్వవైభవానికి పటిష్టమైన కార్యచరణకు సమాయత్తం...
- ప్రధాని మోదీ పాలనలో దేశం తిరోగమనం...
- చంద్రబాబు పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం...
- ప్రజా సమస్యలు గాలికోదిలేసిన ప్రైవేటీకరణపై దృష్టి......
- మీట్ ది ప్రెస్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య




**విజయవాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలు అవలభించడంతో ఆయా రంగాల్లో సమస్యలు తీవ్రతను అధిగమించేందుకు దేశానికి ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర నూతన కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య స్పష్టం చేశారు. విజయవాడ ప్రెస్‌క్లబ్ లో శనివారం నిర్వహించిన మీట్ ద ప్రెస్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కంచల జయ రాజు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఈశ్వరయ్య మాట్లాడుతూ కడప జిల్లాలోని వెనుబడిన మారుమూల ప్రాంతంలో ఒక సామాన్య కుటుంబంలో జన్మించి అనాథశ్రమం, బీసీ సంక్షేమ హాస్టల్‌లో చదువుకుని విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ లో క్రియశీలకంగా వ్యవహరించి విద్యార్థులు, యువత సమస్యలపై అలుపెర గని పోరాటం చేశానని, కుటుంబ పరంగా ఆర్థికపరమైన ఇబ్బందులు, కష్టాలు అనేకమైనవి ఎదుర్కొంటూ, కరువు సమయంలో వలసలు కూడా వెళ్లిన పరిస్థితులు ఉన్నాయని తన అనుభవాలను వివరించారు. పార్టీలో అంచలంచెలుగా ఎదిగానని, పార్టీకి చేసిన సేవలు, ప్రజా పోరాటాలపై తనకున్న నిబద్ధతను గుర్తించి కాలక్రమేణా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అరుదైన అవకాశాన్ని కల్పించి రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నత స్థానాన్ని కల్పించడం పెద్ద బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఈ స్ఫూర్తితో పార్టీ నాపై పెట్టిన బాధ్యతను పూర్తిస్థాయిలో వినియోగించుకుని రాష్ట్రంలో పార్టీ పూర్వ వైభావానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధాని మోదీ పరిపాలనతో దేశం తిరోగమనానికి వెళ్లిందని, కేవలం ప్రసంగాలు, మాటలు తప్పితే ప్రజలకు చేసేందేమీ లేదని విమర్శించారు. దేశంలో నెలకొన్న సమస్యలు ప్రక్కపెట్టి కేవలం అధికార అండతో మత రాజకీయాలపై దృష్టి పెట్టి పాలించడం దురదృష్టకరమన్నారు. దేశ వ్యాప్తంగా మతపరమైన దాడులు తీవ్రమతున్నాయని, మణిపూర్‌లో జరిగిన దాడులు , స్త్రీలను నగ్నంగా రోడ్లపై ఊరేగించిన సంఘటనలు79రోజులు తరువాత బయటపడటం సమాజం తలదించుకునే పరిస్థితులుగా పేర్కొన్నారు. ఒక వర్గంపై కుట్రపూరితంగా జరిగిన ఈ ఘటనపై ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. తాను విశ్వగురువుగా ప్రపంచానికి చెప్పుకోవడం తప్పితే దేశానికి చేసేందేమీ లేదన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో జరిగిన కుంభ మేళాను పథకం ప్రకారం వ్యాపారం సామ్రాజాన్ని స్థాపించుకుని దేశానికి భక్తిరసం పండిర చారని తెలిపారు. దేశ ఐక్యతకు భిన్నంగా పరిపాలన చేస్తున్న మోదీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా ఉన్న యూనివర్శిటీలో ఉన్నత పదవులు ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న వ్యక్తులకు కట్టపెట్టి మతపరమైన అంశాలను జోడిరచడం అత్యంత దుర్మార్గమన్నారు. మరొప్రక్క కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తూ కార్పొరేట్ వ్యక్తులకు, సంస్థలకు లక్షల కోట్లు రుణాలను రద్దు చేయడాన్ని తప్పుబట్టారు. దేశంలో ఉన్న కార్మికులు, ప్రజల సోమ్మును కార్పొరేట్ వ్యక్తులకు దోచిపెడుతున్నారని అన్నారు. రోజుకు 14గంటలు పనిచేయాలని ఇన్ఫోసిస్ అధినేత సతీమణి సూచనలు చేయడాన్ని తప్పుబట్టారు. ఈ సూచనలు రాజ్యాంగానికి, కార్మిక చట్టాలను వ్యతిరేకించడమేనని అన్నారు. ఏడాదికి 2 కోట్లు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా యువతను ప్రధాని మోదీ మోసం చేశారని అన్నారు. దేశంలో చిన్న, మధ్య తరహా, పెద్ద పరిశ్రమలు మూత పడుతున్న పరిస్థితి ఉందని కార్పొరేట్ సంస్థలకు కోట్లాది రూపాయిలు దోచిపెట్టి దేశానికి నష్టం చేస్తున్నారని అన్నారు.వివిధ చట్టాలు తీసుకొచ్చి వాస్తవాలు కప్పిపుచ్చుకునేందుకు దేశంలోని జర్నలిస్టులను సహితం అణచివేసే కార్యక్రమం జరుగుతోందన్నారు. ఇక రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, లోకేష్, పవన్‌కళ్యాణ్ ప్రజా సమస్యలను గాలికొదిలేశారని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా, ప్రత్యేక ప్యాకేజీ తీసుకువస్తామని చెప్పి, గత 17 నెలలుగా ఆ దిశగా కనీసం ప్రయత్నం చేయలేదన్నారు. పైగా ఎన్డీయే సూచనలతో పాలన సాగించడం దౌర్భాగ్యం అన్నారు. ఇటీవల మోదీ ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ సంస్కరణలతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని, కేవలం రూ.3000కోట్లు మాత్రమే మేలు జరిగిందని, దీన్ని ప్రచారం చేయడానికి రూ.300కోట్లు ఖర్చు చేశారని విమర్శించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస, కార్పొరేట్ విద్యా సంస్థలకు కోట్లాది రూపాయిలు దోచిపెడుతున్నారని, వేలాది ప్రభుత్వ బడులను మూసివేసి చదువును పేద పిల్లలకు దూరం చేస్తున్నారని అన్నారు. మరో ప్రక్క అన్ని అనుమతులతో ఏర్పాటు చేసిన 17 మెడికల్ కళాశాలల్లో 7 కళాశాలలు పూర్తికాగా, మిగిలిన 10కళాశాలల నిర్మాణానికి డబ్బుల్లేవని సాకులు చెబుతూ ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకునే పరిస్థితికి వచ్చారని, రాబోయే రోజుల్లో పేదవాడికి వైద్యం అందని పరిస్థితిని తీసుకువచ్చే కార్యక్రమానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారని ధ్వజమెత్తారు. ఎంతోమంది బలిదానాలతో, పదవుల త్యాగాలతో, రైతుల భూములు ఇచ్చిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణను అడ్డుకుంటామని చెప్పిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు...అధికారంలోకి వచ్చిన తరువాత మౌనంగా ఉండటానికి కారణమేమిటో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రజా సమస్యలపై పెద్దఎత్తున కార్యచరణ రూపొందించి ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ప్రకటించారు. ఓట్లు, సీట్లు లేకపోయినా దేశంలో అనేకమైన సంస్కరణలు రావడానికి కమ్యూనిస్టులే ప్రధాన కారణమని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. దేశంలో ఓట్లు చోరితో బీజేపీ అధికారంలోకి వచ్చిందని, పూర్తి ఆధారాలతో రాహుల్ గాంధీ చాలా స్పష్టంగా పోరాటం చేస్తున్నాడని, ఆయన పోరాటానికి తమ పార్టీ మద్దతు సంపూర్ణంగా ఉంటుందని తెలిపారు. ఎన్నికలకే పరిమితం కాకుండా ప్రజల పక్షంగా నిలబడే పార్టీలకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఆపరేషన్ కగారుపేరుతో మావోయిస్టులు, అమాయక ప్రజలపై జరుగుతున్న మారణహోమాన్ని ఈశ్వరయ్య తీవ్రంగా ఖండిరచారు. అరణ్యంలో ఉండి పోరాటాలు చేసే కంటే జనారణ్యంలోకి వచ్చి ప్రజల పక్షంగా పోరాటాలు చేయాలని మావోయిస్టులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే విజయవాడ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, దారం వెంకటేశ్వరరావు, ఐజేయూ సభ్యుడు షేక్‌బాబు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ రమణారెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, ఆర్. రఘు పాల్గొన్నారు.

# కర్నూలు బస్సు ప్రమాదంలో వీడిన మిస్టరీ

- బైక్ వెనుక కూర్చున్న ఎర్రిస్వామి అనే యువకుడ్ని ప్రశ్నించిన పోలీసులు
- బైక్‌ను బస్సు ఢీకొట్టలేదని తేలిన వైనం
- ముందుగా బైక్ స్కిడ్ అయి డివైడర్‌ను ఢీకొట్టిందని నిర్ధారణ
- కిందపడిన బైక్‌ను బస్సు ఈడ్చుకెళ్లడంతో మంటలు చెలరేగాయి
- ప్రమాదంలో 19 మంది మృతి చెందినట్లు హోంమంత్రి ప్రకటన





**కర్నూలు,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం వెనుక ఉన్న మిస్టరీ వీడింది. తొలుత ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, బైక్‌ను నేరుగా ఢీకొట్టడం వల్లే మంటలు చెలరేగాయని భావించగా, పోలీసుల దర్యాప్తులో అది తప్పని తేలింది. బైక్‌పై వెనుక కూర్చుని ప్రయాణిస్తూ స్వల్ప గాయాలతో బయటపడిన ఎర్రిస్వామిని పోలీసులు ప్రశ్నించడంతో అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. శివశంకర్, అతని స్నేహితుడు ఎర్రిస్వామి ఇద్దరూ బైక్‌పై లక్ష్మీపురం నుంచి రాత్రి 2 గంటలకు బయలుదేరారు. ఎర్రిస్వామిని ఇంటి వద్ద దించేందుకు శివశంకర్ తుగ్గలి బయల్దేరాడు. మార్గమధ్యంలో కియా షోరూం వద్ద ఓ పెట్రోల్ బంకులో ఇంధనం నింపుకున్నారు. రోడ్డుపైకి వచ్చిన కొద్దిసేపటికే వారి బైక్ అదుపుతప్పి స్కిడ్ అయింది. వేగంగా కుడివైపున ఉన్న డివైడర్‌ను ఢీకొట్టడంతో ఇద్దరూ కిందపడిపోయారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్వల్ప గాయాలైన ఎర్రిస్వామి, రోడ్డుపై ఎగిరిపడిన తన స్నేహితుడిని, రోడ్డు మధ్యలో ఉన్న బైక్‌ను పక్కకి తీయాలని అనుకున్నాడు. శివశంకర్‌ను రోడ్డు పక్కకు లాగేందుకు ఎర్రిస్వామి ప్రయత్నిస్తున్న సమయంలోనే, ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చింది. రోడ్డు మధ్యలో పడి ఉన్న వారి బైక్‌ను చాలాదూరం ఈడ్చుకెళ్లింది. దాంతో ఒక్కసారిగా నిప్పురవ్వలు చెలరేగి మంటలు వ్యాపించాయి. ఈ క్రమంలోనే బస్సు పూర్తిగా దగ్ధమైంది. బస్సు మంటల్లో చిక్కుకోవడం చూసిన ఎర్రిస్వామి భయపడి తన స్వగ్రామం తుగ్గలి వెళ్లిపోయాడు. కాగా, ఈ ఘోర దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు సజీవదహనమైనట్లు రాష్ట్ర హోంమంత్రి అనిత నిన్న ప్రకటించిన విషయం విదితమే. మొదట ఇది రోడ్డు ప్రమాదంగా భావించినా, ఎర్రిస్వామి వాంగ్మూలంతో ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై స్పష్టత వచ్చింది.

## మొంథా పై వైద్యారోగ్య శాఖ అప్రమత్తం

- వైద్యులు ఆసుపత్రుల్లోనే ఉండాలని స్పష్టీకరణ
- ముందస్తు జాగ్రత్తలపై మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులకు దిశానిర్దేశం




**అమరావతి,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** రాష్ట్రానికి తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో వైద్యులు, ఇతర పారా మెడికల్ సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 'మొంథా ' తుపాను హెచ్చరికల నేపథ్యంలో శాఖాపరంగా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఇతర ఉన్నతాధికారులతో అత్యవసరంగా టెలికాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వాతావరణ కేంద్రం నుంచి అందే హెచ్చరికలు, సంకేతాలను పరిగణనలోకి తీసుకునే చర్యలపై గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల మధ్య సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు. గతానుభవాల్ని పరిగణలోకి తీసుకుని సమస్యాత్మక ప్రాంతాల్లో మరిన్ని ముందస్తు చర్యలు అవసరమని సూచించారు. ఈ క్రమంలో ఏ స్థాయిలోనూ అలక్ష్యం, నిర్లక్ష్యం కనిపించకూడదని హితవు పలికారు. తుపాను ప్రభావ పరిస్థితులు కుదుటపడేవరకు వైద్యులు, పారామెడికల్ సిబ్బంది వారు పనిచేసే ఆరోగ్య కేంద్రల్లో 24 గంటలూ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## కొలికపూడి, రాఘురామ..
# ఈ లిస్టులో ఇంకెవరు ఉన్నారు..?



**విజయవాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** ఏపీలో అధికార టీడీపీకి సొంత పార్టీ ఎమ్మెల్యేలతోనే తలనొప్పులు ఎక్కువవు తున్నాయి. బాలకృష్ణ రచ్చ, గన్నవరం ఎమ్మెల్యే ఆగ్రహం ఉద్దంతాలు మరవకు ఒడానే.. ఉండి ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వ పెద్దలకు షాకిచ్చాయని అంటున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలను తప్పుపట్టేలా డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు చేసిన వాఖ్యలు అనేక ఊహాగానాలకు తెరలేపాయి. అదేవిధంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కు ఎన్నికల ముందు తాను ఐదు కోట్లు ఇచ్చానంటూ తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి రేపిన దుమారం రాష్ట్ర రాజకీయాలను ముఖ్యంగా టీడీపీ అంతర్గత రాజకీయాలను ఒక కుదుపునకు గురిచేశాయని అంటున్నారు. సీనియర్ రాజకీయ నేత, కూటమి పార్టీల్లో అందరివాడుగా చెప్పుకునే డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు విశాఖ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిర్ణయాన్ని తప్పుపడుతూ, భీమవరం డీఎస్పీ జయసూర్య సమర్థుడంటూ కితాబునివ్వడం కలకలం రేపింది. అయితే వెంటనే సర్దుకున్న డిప్యూటీ స్పీకర్ మరునాడు నష్టనివారణకు దిగినా, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయిందని, కూటమిలో డిప్యూటీ సీఎం పవన్ కు విలువనివ్వకుండా మాట్లాడటమేంటని చర్చకు కారణమైందని అంటున్నారు. టీడీపీతో ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ ఎంతో సఖ్యత కోరుకుంటున్న సమయంలో బాలకృష్ణ, రఘురామ వంటి సీనియర్లు ఇలా మాట్లాడటం సబబేనా? అన్న చర్చ జరుగుతోంది. ఆయన వైఖరి తెలిసిన వారు ఈ విషయంలో ప్రశ్నించడానికి కూడా వెనకడుగు వేస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం రఘురామతో ఎలా మాట్లాడాలా అన్న తర్జనభర్జన పడుతున్నారని అంటున్నారు. గోదావరి జిల్లాలకు చెందిన డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు సహజంగా మాట్లాడినా ఎక్కడో ఒక చోట వ్యంగ్యం ధ్వనిస్తుందనే అభిప్రాయం ఉంది. తన మాటకు గోదావరి ప్రాంత చణుకులు జోడించే రఘురామ ప్రతిపక్షాలపై వేసిన పంచులతో అందరికీ నవ్వు తెప్పిస్తుంటారు. కానీ, స్వపక్షంపైనా ఆయన అదే బాణీ ప్రదర్శించడం వల్ల ఎమ్మెల్యేలు అంతర్గతంగా ఆయనపై గుర్రుగా ఉంటున్నారని చాలాకాలంగా చర్చ జరుగుతోంది. అయితే ఈ విషయం పార్టీ ద్రుష్టికి వెళ్లినా, రఘురామను నియంత్రించే పనిచేయలేదని అంటున్నారు. దీంతోనే ఆయన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పైనా అదే పద్ధతిలో మాట్లాడేశారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీనివల్ల వ్యక్తిగతంగా ఆయన ఎలాంటి ఫలితం ఎదుర్కొంటారో కానీ, పార్టీకి మాత్రం నష్టం చేస్తున్నారన్న విషయాన్ని విస్మరిస్తున్నారని అంటున్నారు. ఇక తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు విషయంలో కూడా పార్టీ ఎన్నో అవకాశాలు ఇస్తున్నా, ఆయన తీరు మారడం లేదని ఆవేదన వ్యక్తమవుతోంది. పార్టీ అధికారంలోకి వచ్చిన రెండో రోజే కొలికపూడి రేపిన వివాదం తీవ్ర చర్చకు దారితీసింది. దుందుడుకు వైఖరితో పార్టీ కార్యకర్తలు, అధికారులు, మీడియాతోనూ ఆయన విభేదాలు తెచ్చుకున్నారు. ఇక ఇప్పుడు నేరుగా పార్టీ అగ్ర నాయకత్వంపైనే ఆరోపణలకు దిగడంతో ఎమ్మెల్యే విషయంలో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ ఎక్కువవుతోంది. ఈ పరిస్థితుల్లో రఘురామ, కొలికపూడి వంటి వివాదాస్పదుల జాబితాలో ఉన్న ఎమ్మెల్యేలు ఎవరు అన్న చర్చ జరుగుతోంది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 16 నెలల్లో కొందరు ఎమ్మెల్యేల తీరుపై విమర్శలు, ఆరోపణలు వచ్చినా, అధిష్టానం జోక్యం వల్ల వెంటనే సర్దుకునే వారు. కానీ కొలికపూడి, రఘురామ వంటివారు మాత్రం తమ సహజ ప్రవర్తనను వీడక పార్టీని చిక్కుల్లో నెడుతున్నారని విమర్శలు ఎదుర్కొంటున్నారు. పలువూరు ఎమ్మెల్యేలు ఇప్పటికే తమ కూటమి ప్రభుత్వ విధానాలపై అక్కడక్కడ అసహనం వ్యక్తం చేస్తున్న సంఘటనలు వెలుగులోకి రావటం కొస మెరుపు.

# తెలుగు రాష్ట్రాలలో మరో రెండు బస్సు ప్రమాదాలు



**గుంటూరు,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో మరో బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శ్రీనగర్ వద్ద బస్సు ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న లారీని ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ప్రమాదంలో బస్సు డ్రైవర్ సహా ఐదుగురు ప్రయాణికులు గాయపడ్డారు. క్షతగాత్రులను దాచేపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మిర్యాలగూడ డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు దాచేపల్లికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది.

**హైదరాబాద్‌లో ట్రావెల్స్ బస్సు బోల్తా..** మరో ఘటనలో హైదరాబాద్ పెద్ద అంబర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఇవాళ ప్రమాదం చోటు చేసుకుంది. ట్రావెల్స్ బస్సు బోల్తా పడడంతో అందులోని ప్రయాణికులకు గాయాలయ్యాయి. దీంతో ఆంబులెన్స్‌లో క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. మియాపూర్ నుంచి గుంటూరు వెళ్తుండగా బస్సు ప్రమాదానికి గురైంది. ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులున్నట్లు అధికారులు తెలిపారు.

## విజేతలను అభినందించిన హెచ్‌ఎం శోభా లత




**విస్సన్నపేట,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో జరిగిన డివిజనల్ స్థాయి చెస్ మరియు యోగ బాలుర మరియు బాలికల అండర్ 14 అండ్ 17 క్యాటగిరిలలో విజయం సాధించిన విజేతలను నరసాపురం హై స్కూల్ హెచ్‌ఎం శోభాలత అభినందించారు. యోగ విభాగంలో సీనియర్స్,1. సిహెచ్. నిఖిల్ 2. పి. కుమారి జూనియర్ విభాగంలో, ఎం. సాయి కుమార్ చెస్ జూనియర్ విభాగంలో, కె. విష్ణువర్ధన్, ఎం .హాసిని మరియు ఎల్. లావణ్య, జిల్లాస్థాయి ఆటలకు నరసాపురం హైస్కూల్ తరఫున సెలెక్ట్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

## కర్నూలు బస్సు దుర్ఘటన అత్యంత బాధాకరం

● విచారం వ్యక్తం చేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేత మయూరి శ్యామ్ యాదవ్



**గూడూరు,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** కర్నూలు జిల్లా చిన్న టేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో 22 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బండి శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్ ) విచారం వ్యక్తంచేశారు. ఈ బస్సు ప్రమాదంలో మరణించిన వారి ఆత్మలకు శాంతిని కలగచేయాలని ,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని, ప్రమాదంలో గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్ముదును క కోరుకుంటున్నాట్లు మయూరి శ్యామ్ యాదవ్ ఆ ప్రకటన లో తెలిపారు.

## భక్తి ప్లస్ రాజకీయం - వన సమారాధన వేదికలు



**విస్సన్నపేట,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో సమకాలీన రాజకీయ ఆర్థిక సామాజిక పరిస్థితులకు అనుగుణంగా భక్తి మరియు రాజకీయం మిళితం చేస్తూ కార్తీక వన సమారాధన కార్యక్రమాలకు ఒక రాజకీయ పార్టీ సామాజిక వర్గాలపరంగా ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్, జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్తీక వన సమారాధన కార్యక్రమాలను సామాజిక వర్గాల వారీగా ఆత్మీయ సమ్మేళనం సమావేశాలను కలగలుపుతూ భారీగా పథక రచన చేస్తున్నట్లు పలుచోట్ల వినిపిస్తుంది.

## అధిక వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలి

–కెవికె శాస్త్రవేత్త డాక్టర్ సుధారాణి



**తోట్లవల్లూరు,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తల బృందం మండలంలోని వల్లూరుపాలెం, బొడ్డపాడు గ్రామాలలో అకాల వర్షాలకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై శనివారం క్షేత్ర సందర్శనలు చేసి రైతులకు అవగాహన కలిగించారు. . ప్రస్తుతం వరి పంట ఈనిక దశ నుండి గింజ పాలు పోసుకునే దశలో ఉందని, అధిక వర్షాలకు పంట దెబ్బతిని తాలు గింజలు ఏర్పడే అవకాశం ఉందని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల సమన్వయ కర్త డాక్టర్ డి. సుధా రాణి తెలియజేశారు.వర్షాలకు మాని పండు తెగులు ఆశించే ఆస్కారం ఉంటుందని, వ్యాప్తి నివారణకు వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత ప్రోపికోనజోల్ 200 మి లీ ఎకరానికి చొప్పున పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. నీటి ముంపుకు గురైన చెరుకు పొలాలలో వడలు తెగులు ఆశించే అవకాశం ఉన్నందున కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లేక ప్రోపికొనజోల్ 1.0 మీ.లీ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. పసుపులో ఆకు మచ్చ తెగులు నివారణకు ప్రోపికొనజోల్ 1.0 మీ.లీ లీటరు నీటికి చొప్పున పిచికారీ చేసుకోవాలని చెప్పారు. అధిక వర్షాలకు దుంప కుళ్ళు ఆశించే ఆస్కారం ఉంటుంది కావున కాపర్ ఆక్సీక్లోరైడ్ 3.0 గ్రా. లీటరు నీటికి చొప్పున కలుపుకుని మొక్క మొదళ్ళను తడపాలని సుధారాణి సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డా. రేవతి, యమ్. పి.ఇ.ఓ. కుమార్, ఉద్యాన సహాయకులు శ్రీనివాస్ రావు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



**తోట్లవల్లూరు,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** నాగుల చవితి పర్వదిన వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన తోట్లవల్లూరులో కనకదుర్గ కాలనీ వద్ద, పడమటి బాబురావు ఇంటి వద్ద, శివాలయం, వేణుగోపాలస్వామి వారి ఆలయం, లైన్ బజార్, రజక పేట ప్రాంతాల్లోని నాగేంద్ర స్వామి పుట్టలలో భక్తులు అధిక సంఖ్యలో పాలు పోసి, స్వామివారికి కోడిగుడ్లు, వడపప్పు, చలిమిడి నైవేద్యంగా సమర్పించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. కనకదుర్గ కాలనీ వద్ద కార్యక్రమాలను అలయ కమిటీ ప్రతినిధులు నక్కా అంజయ్య,కొల్లా శ్రీనివాసరావు, తదితరులు పర్యవేక్షించారు.




నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తాడేపల్లి లోని విజయవాడ క్లబ్ రోడ్ లో గల కొండపావులూరి గార్డెన్స్ నందు పుట్ట వద్ద పూజలు చేసి నాగేంద్రస్వామి కి పాలు పోస్తున్న భక్తులు
–విజయవాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :

## మొంథా తుపాను సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

● 91549 70454 నంబరుతో కంట్రోల్ రూం ఏర్పాటు ● అధికారులు 24x7 అందుబాటులో ఉండాలి

● పట్టణ, గ్రామస్థాయిలో ప్రత్యేక బృందాల ఏర్పాటు ● పునరావాస కేంద్రాలను క్రియాశీలం చేయాలి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** మొంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కమాండ్ కంట్రోల్ రూమ్ (సీసీసీ) ఏర్పాటు చేయడం జరిగిందని దీనితో పాటు క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎటువంటి విపత్తునైనా ఎదుర్కునేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ శనివారం కలెక్టరేట్ నుండి జిల్లాకు చెందిన ఆర్‌డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో మొంథా తుపానుపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. కలెక్టరేట్‌తో పాటు డివిజన్ల వారీగా కూడా కంట్రోల్ రూమ్‌లు సేవలందించాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక, పౌర సరఫరాలు, మునిసిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించి.. అవసరం మేరకు పునరావాస శిబిరాలను ఏర్పాటుచేయాలన్నారు. విజయవాడ అర్బన్ పరిధిలోని కొండ ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని.. గర్భిణీలు, వృద్ధులకు పరిస్థితినిబట్టి ముందే పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం కల్పించాలని సూచించారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదమున్న ఆవాసాల్లోని ప్రజలకు ముందుజాగ్రత్తగా పునరావాస కేంద్రాల్లో ఉంచి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇందుకు వైద్య ఆరోగ్య శాఖ, వీఎంసీ అధికారులు సమష్టిగా కృషిచేయాలన్నారు. చెరువులను కూడా పరిశీలించాలని.. గండ్లు పడే ప్రమాదమున్నట్లయితే అక్కడ పటిష్ట రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని.. ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు అవాంతరాలు ఎదురైనా, స్తంభాలు పడిపోయినా యుద్ధప్రాతిపదికన పరిస్థితిని చక్కదిద్దేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. క్యాచ్‌మెంట్ ఏరియాలో కురిసే వర్షాలతో కృష్ణానదితోపాటు వాగులు, వంకలకు వరద నీరు పోటెత్తే అవకాశమున్నందున నదికి వెళ్లే మార్గాలు.. వాగులు, వంకల వద్ద వరద హెచ్చరిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని వాటిని ఎవరూ తొలగించకుండా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

## జాతీయ సమైక్యతకు స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్

● ప్రజలంతా జాతీయ ఐక్యతా భావంతో మెలగాలి ● 31 అక్టోబర్ నుంచి నవంబర్ 25 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు ● కేంద్ర క్రీడలు, యువజన సంక్షేమం, మై భారత్ రాష్ట్ర సంచాలకలు భారత్, ఎన్టీఆర్ జిల్లా యువజన అధికారి సుంకర రాము




**విజయవాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్దార్ ఏ 150 లో భాగంగా దేశవ్యాప్తంగా అతిపెద్ద ప్రచార యాత్ర డిజిటల్ దశను ప్రారంభించటం గర్వంగా ఉందని కేంద్ర క్రీడలు, యువజన సంక్షేమం, భారత్, జిల్లా యువజన అధికారి సుంకర రాము తెలిపారు. నగరంలోని స్థానిక మై భారత్ ఆఫీస్ లక్ష్మి పతి నగర్ ఆటోనగర్ నందు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహించే ప్రత్యేక ప్రచార కార్యక్రమాల్లో భాగంగా శనివారం జిల్లాలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మై భారత్ భారత్, జిల్లా యువజన అధికారి సుంకర రాము మాట్లాడుతూ భారత చరిత్రలో ఇంతకుముందెన్నడూ లేనివిధంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజైన 31 అక్టోబర్ నుంచి నవంబర్ 25 వరకు అతి పెద్ద ప్రచార యాత్ర నిర్వహించడం జరగుతుందన్నారు. యువతలో ఐక్యత, దేశభక్తి భావాన్ని పెంపొందించే విధంగా అక్టోబర్ నెలలో దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాలు, జిల్లాలలో సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం రెండు పాదయాత్రలు త్వరలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా (భారత ఉక్కు మనిషి) గా భారతీయ ఐక్యతను చాటి చెప్పే విధంగా ఆయన చేసిన త్యాగాలను మరువలేమన్నారు. ఎన్ఎస్–ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి చిన్ని మాట్లాడుతూ ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ లో భాగంగా స్థానిక సంస్కృతి, వైవిధ్యాలను ప్రతిబింబించే విధంగా పట్టణాలు, గ్రామాలలో ఈ నెల 31 నుండి నవంబర్ 25 వరకు పాదయాత్రలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా యోగా, ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, మత్తు రహిత భారత ప్రతిజ్ఞలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రచారయాత్రలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రదర్శన నిర్వహిస్తామని, స్వచ్ఛత డ్రైవ్ లు, మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ క్యాడెట్స్ , ఎన్ఎస్ఎస్ యువత చురుకుగా పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో బిజెపి డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కె గణేష్ బిజెపి సీనియర్ లీడర్ పైలా సురేష్ తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో నాగన్న పూజలు




**విస్సన్నపేట,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో నాగుల చవితి సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించారు. హిందూ సాంప్రదాయం ప్రకారం నిష్ఠతో సుశీ శుభ్రతలతో ఉదయం నుండే ఉపవాసం ఉండి విశేష ప్రాధాన్యత కలిగిన దీపావళి తర్వాత చవితి రోజున కార్తీకమాసంలో వచ్చే నాగుల చవితి పండుగ సందర్భంగా నువ్వుల చిమిలి, అరటికాయలు,వడపప్పు తదితర నైవేద్యాలతో పాటు పుట్టలో ఆవు పాలు పోసేందుకు సకుటుంబ సమేతంగా బారులు తిరారు. చవితి తిది శనివారం తెల్లవారుజామున 1.1 9 గంటలకు ప్రారంభమైందని ఆదివారం తెల్లవారుజామున మూడు గంటల 48 నిమిషాలకు ముగుస్తుందని వేద పండితులు తెలియజేశారు. నాగదేవతల పూజకు శుభముహూర్తంగా ఉదయం 8,59 నిమిషాల నుండి 10,25 వరకు మంచి ముహూర్తం అని ఈ ముహూర్తంలో నమో నవ నాగ దేవతాయ నమః అనే మంత్రాన్ని జపిస్తూ పాలు పోసిన నాగేంద్రునికి అర్పించారు. అనంతరం పుట్ట చుట్టూ 9 ప్రదక్షిణలు చేయడం వలన నాగదోషం,రాహు కేతువు దోషాలు తొలగిపోతాయని నాగేంద్రుని ఆరాధన వలన సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుందని అందరం విశ్వసిస్తామన్నారు. శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయం, నూజివీడు రోడ్డు లోని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయం భక్తులతో కిటకిటలాడాయి.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న జెసి ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోండి..

● రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు వినతి



**అనంతపురం,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** జిల్లాలో శాంతి భద్రత లను కాపాడే బాధ్యతను పోలీస్ యంత్రాంగం బాధ్యత తో చేపట్టి ప్రజలకు రక్షణ కల్పించి వారి ప్రాణాలను సైతం కాపాడే బాధ్యతను నిరంతరం తమ విధులలో చుపిస్తుంటే, గత కొన్ని నెలలుగా తాడిపత్రి లో జరుగుతున్న సంఘటనలు పోలీసుల ఆత్మ స్థైర్యము దెబ్బ తినే విదంగా అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారనీ రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా.పోతుల నాగరాజు యాదవ్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రజలకు జవాబు దారిగా ఉండ వలసిన వారే శాంతి భద్రత లకు విగాతం కల్పించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.చివరికి పోలీస్ అధికారులను కూడా ఇష్టం వచ్చిన విదంగా మాట్లాడుతూ వారి ఆత్మఅభిమానం దెబ్బ తినే విదంగా అక్కడ ప్రజాప్రతినిధులుగా చెలామణి అవుతున్న నాయకులు వ్యవహరిస్తున్నారనీ,ఇలాంటి సంఘటనలు చాలా ప్రమాద కరమన్నారు. కావున పోలీస్ విధులకు అంతరాయము కల్పించి, వారినే వ్యక్తి గతంగాను, డిపార్ట్మెంట్ గౌరవంకు భంగం వాటిల్లే విదంగా వ్యవహరిస్తున్న తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మీద చర్యలు తీసుకొని సామాన్య ప్రజలకు పోలీస్ డిపార్ట్మెంట్ మీద ఒక నమ్మకం, గౌరవం కలిగే విదంగాను , కింద స్థాయి అధికారులు నిజాయితీ గాను నిష్పక్ష పాతంగాను, ధైర్యంగా విధులు నిర్వహించడానికి మీరు జిల్లా స్థాయి అధికారిగా అక్కడ సమస్య కు కారణం అయినా వారు ఎంతటి వారు అయినా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు, డా. పోతుల నాగరాజు కోరుతూ వినతిపత్రం అందజేశారు. తమ విన్నపం ను అర్థం చేసుకొని తాడిపత్రి ప్రజలకు శాంతి బద్రతల విషయంలొ ఎలాంటి రాజీ లేకుండా అన్ని విధాల చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీకి డా పోతుల నాగరాజు కోరారు.

## కాకతీయ విద్యార్థులకు కంటి పరీక్షలు




**నందిగామ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ ఆధ్వర్యంలో నందిగామ కాకతియ అపోలో స్కూల్ లోని బాల బాలికలకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరం అయినా 56 మంది పిల్లలకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. అనంతరం వక్తలు స్కూల్ పిల్లలకు కంటి ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ అధ్యక్షులు మాలెంపాటి ప్రసాదరావు, జిల్లా చైర్పర్సన్ విజన్ కేర్ ఎర్రంశెట్టి శ్రీనివాసరావు , కాకతీయ అపోలో స్కూల్ ప్రిన్సిపల్ కాపా రవీంద్ర , మరియు లయన్స్ క్లబ్ నాయకులు ఎర్రంరెడ్డి గాంధీ , మందడపు సీతారామయ్య, నుకవరపు సాంబశివరావు , రాయిడి లక్ష్మీ నరసింహరావు , చల్ల గాంధీ , రామిరెడ్డి శ్రీధర్ , డాక్టర్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేనూతల కాటమరాజు గంగాభవాని స్వామి వార్ల భక్తులకు మనవి



**మార్కాపురం,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** ప్రతి ఆదివారం ఉదయం 7–00 లకు మార్కాపురం ఆర్. టి. సి బస్టాండు నుండి కంభం నకు శ్రీ వేనూతల కాటమరాజుస్వామి దేవస్తానం మీదుగా బస్సు వేస్తూన్నట్లు ఆర్టీసీ మేనెజర్ నరసింహ రావు తెలిపారు. మరల కంభం నుండి శ్రీ కాటమరాజు గంగాభవాని స్వామి దేవస్థానం మీదుగా మార్కాపురం వచ్చును. ప్రతి ఆదివారం మూడు ట్రిప్పులు( 6 సింగిల్స్) తిరుగును.కావున భక్తులు స్వామి వార్లను దర్శించుకొని, తీర్థప్రసాధములు స్వీకరించగలరని శ్రీ వేణుతల కాటమరాజు, గంగాభవాని దేవస్థానం చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్, ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ కోరారు.

## ఏపీ లో రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు

● రసాయన కిట్లతో రేషన్ బియ్యం గుర్తింపు



**అమలాపురం,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** పేదలకు ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ బియ్యం మాఫియా చేతుల్లో దుర్వినియోగమవుతున్న ఘటనలు తరచూ వెలుగుచూస్తున్నాయి. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది. బియ్యం ఎక్కడైనా పట్టుబడితే అది ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారానా, లేక ప్రైవేట్ మార్కెట్లోదా అనే విషయం గుర్తించేందుకు కొత్త రసాయన కిట్లను అందజేసింది. ప్రజల నిర్లక్ష్యం – మాఫియాకు మేలు: రేషన్ బియ్యం ఉచితంగా అందిస్తున్నా, చాలా మంది దాన్ని వినియోగించకుండా విక్రయిస్తున్నారు. అధికారుల అంచనాల ప్రకారం 60 శాతం మంది కార్డుదారులు బియ్యాన్ని దళారులకు అమ్మేస్తున్నారు. ఇంకా 20 శాతం మంది వలస కూలీలు, తాము పనిచేసే ప్రాంతాల్లోనే బియ్యాన్ని అమ్ముతున్నారు.ఇలా 80 శాతం బియ్యం మాఫియాల చేతుల్లోకి వెళ్లిపోతుండటమే సమస్యకు మూలం.

**రసాయన కిట్లతో గుర్తించే విధానం:** డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని జిల్లాలోని 8 మంది పౌర సరఫరాల శాఖ ఉప తహసీల్దార్లు, ఇద్దరు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఈ కొత్త రసాయన కిట్లు అందజేశారు. మరో కిట్ జిల్లా కేంద్రంలో ఉంచారు. బియ్యాన్ని ఈ కిట్లలోని రెండు రసాయనాలతో పరీక్షిస్తే రేషన్ బియ్యం ఎరుపు రంగులోకి మారుతుంది. ఆరు నెలల కిందట పంపిణీ చేసిన బియ్యం అయినా, పాలిష్ చేసినా, ఈ పరీక్షలో తేలిపోతుంది. ఈ విధానం ద్వారా అధికారులు తక్షణ నిర్ణయం తీసుకుని అక్రమ రవాణా చేస్తున్న వారిపై స్పాట్‌లోనే కేసులు నమోదు చేసే అవకాశం ఉంటుంది. ఇక రేషన్ బియ్యం మాఫియాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ పద్ధతి కీలక పాత్ర పోషించనుంది.




**జిల్లాలో సన్నాహాలు పూర్తి:** జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం అందజేసిన రసాయన కిట్లు తనిఖీల్లో ఎంతగానో ఉపయోగపడతాయి. పరీక్షలో బియ్యం ఎరుపు రంగులో కనిపిస్తే వెంటనే కేసులు నమోదు చేస్తాం. అందరు సీడీటీలకు కిట్లు అందించి వాటి వినియోగంపై అవగాహన కల్పించాం" అన్నారు. రాబోయే రోజుల్లో ఈ చర్యలతో రేషన్ బియ్యం మాఫియా బలహీనపడనుంది. అక్రమ రవాణా రాకడలు నిలిచిపోతే, నిజమైన లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యం చేరే అవకాశముంది. ఈ కార్యక్రమంలో ఎఎస్వో శరత్ అసిస్టెంట్, మేనేజర్ సృజన,పౌర సరఫరాలు ఉప తహశీల్దార్లు అందరు పాల్గొన్నారు.

# యాదవుల సంస్కృతిక ప్రతీక సదర్

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు**



**దుండిగల్, అక్టోబర్ 25, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లో శుక్రవారం సాయంత్రం శ్రీ కృష్ణ యాదవ సంఘం వారు నిర్వహించిన సదర్ ఉత్సవాల వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవుల ఐక్యతను, జంతువుల పట్ల వారికున్న ప్రేమానురాగాలను, వారి జీవన విధానానికి ఉన్న సంబంధానికి సూచనగా, దీపావళి పండుగ భాగంగా యాదవుల అంగరంగ వైభవంగ ప్రధాన ఉత్సవంగా నిర్వహించుకునే సదర్ పండగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు మురళి యాదవ్, కృష్ణా రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ జీతయ్య, శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నర్సారెడ్డి భూపతి రెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25, (వార్తాప్రభ) :** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, ఉప్పల్ నియోజకవర్గపు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో మంత్రి, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి.

**గెలుపు కాంగ్రెస్ పార్టీకి- ఎమ్మెల్యే కెఎన్ఆర్ .**





**ఎల్బీనగర్ /వార్తప్రభ(అక్టోబర్.25):**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా యూసుఫ్‌గూడ డివిజన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఒక అవకాశం ఇవ్వాలని ఓటర్లను ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కల్వకుర్తి నియోజకవర్గ నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్న ఆయన, కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రతి ఇంటికి సంక్షేమం చేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ పార్టీ అధ్యక్ష రేసులో మందమర్రికి చెందిన సింగరేణి సీనియర్ కార్మిక నేత కాంపెల్లి సమ్మయ్య

**మందమర్రి అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఐ ఎన్ టి యు సి నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి కార్మిక నేతగా సుదీర్ఘ అనుభవం ఉండటం తదితర కారణాల వల్ల అధిష్టానం పరిశీలనలో అతని పేరు ముందంజలో ఉన్నదని తెలిపారు.మంచిర్యాల జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్ష ఎన్నికకు ఆ పార్టీ అధిష్టానం శ్రీకారం చుట్టినదని.ఈ నెల 17 వరకు ఆశావాదులు దరఖాస్తు చేసుకున్నారని. ఈ దరఖాస్తులను పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐ సి సి ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ లు పరిశీలిస్తున్నారని అన్నారు.డీసీసీ అధ్యక్ష పదవి అర్హతలకు ఈ సారి ఆ పార్టీ అధిష్టానం పలు నిబంధనలు విధించిందని తెలిపారు.

# ప్రజలందరూ చైతన్యవంతంగా ఆలోచించి కమలం గుర్తు పై ఓటు వేయండి

**జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మియాపూర్ బిజెపి నాయకుల ప్రచారం**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 25 (వార్తాప్రభ):**జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరూ చైతన్యవంతంగా ఆలోచించి బీజేపీ కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలనీ కోరుతూ మియాపూర్ డివిజన్ నాయకులు కోరారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజు రోజు షేక్ పేట్ డివిజన్ ఓయూ కాలనీ లో నిర్వహించిన ఇంటి ఇంటి ప్రచార%శీ% నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్,బిఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదని,మాయమాటలతో మభ్యపెట్టి మోసం చేసి గెలవాలని చూస్తున్నాయని అన్నారు.ప్రజలందరూ చైతన్యవంతంగా ఆలోచించి కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్,మాణిక్ రావు,గుండె గణేష్ ముదిరాజ్,జె.శ్రీను బూత్,అధ్యక్షుడు,వినాయక రాజ్,పరనంది నాగులు,రాము, లలిత,సుమలత,విజేందర్ సింగ్ ప్రభాకర్ మొదలగున్నవారు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు -కలెక్టర్ జితేష్ వి పాటిల్





**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, కార్పోరేషన్ పరిధిలోని వేపలగడ్డ నందు గల అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాల నందు చైర్మన్ దోసపాటి వెంకటేశ్వర రావు, సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని సాఫ్ట్వేర్ రంగంలో కొత్త కొత్త టెక్నాలజీ లు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయని అన్నారు. ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకుంటే ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని అన్నారు. నూతన విద్యార్థులకు రెండో సంవత్సరం విద్యార్థులకు మార్గ నిర్దేశం చేయాలని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే సైంటిస్టులు ఫార్మర్ల పాత్ర ఎంతగానో ఉందని కావున విద్యార్థులు ఆ వైపు దృష్టి సారించాలని అన్నారు. సివిల్స్ లో రాణించాలనుకునే విద్యార్థులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అదే విధంగా ప్రత్యేకంగా తరగతులు చెప్పేందుకు సైతం తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. కాలేజీ యజమాన్యం కలెక్టర్ ని సన్మానించారు అనంతరం విద్యార్థులకు గ్రూప్ వన్ ఆఫీసర్ భానోత్ పృథ్వి మాట్లాడుతూ బీటెక్ విద్యను అభ్యసించేవారు ప్రతి ఒక్కరు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ లక్ష సాధనకు అనుగుణంగా విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. ఎన్పిటిఈఎల్, స్వయం కోర్స్ ఉద్యోగ అవకాశాలకు ఎంతగానో ఉపయోగపడతయాన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ దయాకర్. రమేష్, శ్రీకాంత్, సైదయ్య ,బాబురావు లక్పతి, హెచ్ఓడి లు మునీర్, రవికిరణ్, కృష్ణమోహన్, వినోద్, వెంకటేశ్వరరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎన్ఎస్ఎస్ వార్షికోత్సవం!!


- సేవ భావాన్ని పెంపొందించేది ఎన్ఎస్ఎస్
- సమాజ సేవలో భాగస్వామ్యం చేసేది ఎన్ఎస్ఎస్
- వ్యక్తిత్వం, క్రమశిక్షణ నేర్పించేది ఎన్ఎస్ఎస్
- ప్రతి విద్యార్థికి ఉన్నతమైన లక్ష్యం ఉండాలి
- యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా.మనోహర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)** శనివారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వార్షికోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోదావరిఖని యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మనోహర్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. సేవ భావాన్ని పెంపొందించేది, సమాజ సేవలో భాగస్వామ్యం చేసేది, వ్యక్తిత్వం, క్రమశిక్షణ నేర్పించేది ఎన్ఎస్ఎస్ అని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఉన్నతమైన లక్ష్యం ఉండాలి అని సూచించారు. ఆ దిశగా నిరంతర శ్రమ, కఠిన సాధన చేస్తూ అవకాశం సాధించాలి అని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనతో పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్ ప్రసాద్ బాబు, బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శంకర్, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా, లెక్చరర్లు కిరణ్మయి, సుబ్బారావు, సాంబశివరావు, నరేష్, శంకరయ్య, తిరుపతి, అజయ్ కుమార్, శ్రీదేవి, సమత, స్రవంతి, ఉషారాణి, శ్రీలత, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శిల్పా రామంలో ఆకట్టుకుంటున్న "గుజరాత్ హ్యాండీ క్రాఫ్ట్స్ ఉత్సవ్ 2025"







**శేరిలింగంపల్లి,అక్టోబర్ 25 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో నిర్వహిస్తున్న గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2025 సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నవి.అద్దాల డ్రెస్ మెటీరియల్స్,అజ్రాక్ బ్లాక్ ప్రింట్ బెడ్‌షీట్స్,బందీని చీరలు,పటోళ్ల చీరలు,తోలు సంచులు, కార్పెట్స్,మొదలైన వి ప్రత్యేక ఆకర్షణీయంగా ఉన్నాయి.పెండ్యాల సిద్ధి కౌండిన్య రమాకాంత్ గాత్ర కచేరి అలరించింది.వయోలిన్ పై అరుణ్ మరియు మృదంగం పై వరుణ్ రవిచందర్ సహకరించారు.వైదేహి సుభాష్ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.పుష్పాంజలి, జతిస్వరం ,రీతిగౌళ వర్ణం,పదం, స్వాతి తిరుణాల్ కీర్తనం,బృందావన సాంగీ తిల్లానా అంశాలను శ్రీకృతి ,వైభవి,హాస్య, రిషిత, హాసవిత, మోక్షిత,లాస్య, మనస్విని,వంశిక,గాయత్రీ, లాస్య మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

# ఘనంగా బీజేపీ యువ నేత వీరు యాదవ్ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి,అక్టోబర్ 25(వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ బిజెపి నాయకులు వీరు యాదవ్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హైదర్ నగర్ డివిజన్ రామ్ నరేష్ నగర్ కమ్యూనిటీ హాల్ లో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు అభిమానులు పాల్గొని వేదిక వద్ద కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వీరు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ ప్రజల పక్షాన కొట్లాడుతుంది. రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుంది అని అన్నారు. ప్రతి విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారనీ,జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. తన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన శ్రేయోభిలాషులు, అభిమానులకు,మిత్రులకు, కాలనీ వాసులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**వార్తా ప్రభ**

# హైదరాబాద్

## శ్రీ బాలాజీ మందిర్ లో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 25 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తార నగర్ లో గల శ్రీ బాలాజీ మందిర్ లో జరిగిన పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఇబ్రహీం,ఓ వెంకటేష్,నటరాజ మరియు మార్వాడీ సమాజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషనులో ఓపెన్ హౌస్!!



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ , ఎస్సైల ఆధ్వర్యంలో శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరును పోలీస్ స్టేషన్లో నిర్వహించే విధులు, పౌరులు పొందాల్సిన సేవల గురించి వివరించారు. విద్యార్థులకు డయల్ 100, షీ టీం, సైబర్ క్రైమ్, ఆయుధాల పనితీరు విహెచ్ఎఫ్ సెట్ వినియోగం, ఫింగర్ ప్రింట్స్, వివిధ అంశాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు జీవితంలో సాధించాల్సిన అంశాల గురించి చదువు ప్రాముఖ్యత గురించి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి

**మొక్కులు చెల్లించుకున్న మహిళలు**



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుజాతనగర్,శనివారం నాగుల పంచమి సందర్భంగా సుజాతనగర్ లో మహిళలు నాగుల చవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని నాగదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పాము పుట్టల వద్ద పాలు పోసి వారి మొక్కులు చెల్లించుకున్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తో కలిసి ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25, (వార్తాప్రభ) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలుపించేందుకు శనివారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి జరుగుతున్న ప్రజా పాలన విధానాన్ని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు అనునిత్యం తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయి అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై అసత్యలను అంటకట్టి గెలువాలని చూడటం వారి భ్రమ మాత్రమే అని. చిన్న శ్రీశైలం యాదవ్ తో సహాయం కోరిన వారే ఈరోజు అసత్యాన్ని ప్రచురించడం చాలా బాధాకరం అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ గెలుపై నియోజకవర్గం ప్రజలు గట్టి నమ్మకంతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## చాన్స్ కొడితే లాలూ ఫ్యామిలీలో అంతా ముఖ్యమంత్రులే !

ప్రజాస్వామ్యం అంటే నిరంతరం మార్పు కోసం ఉన్నదని అర్థం. ఏ పరిపాలకుడికి అయినా అయిదేళ్ళే ప్రజలు అవకాశం ఇస్తారు. అంతే కాదు ఎంత బాగా పాలించినా ఇంకా మంచి పాలకుడి కోసం ప్రజలు అన్వేషిస్తారు. ఆ స్వేచ్ఛ అధికారం ఓటరుకు ప్రజాస్వామ్యం ఇచ్చింది. అంతే అందుకే ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు అని అంటారు. అదే రాజరిక వ్యవస్థలో అయితే వరసగా కుటుంబాలకు కుటుంబాలు అధికారం అందుకుంటూ కొనసాగుతాయి. అయితే భారతదేశం ప్రజాస్వామ్యంలో కూడా చాలా మంది నాయకులు తమ కుటుంబ వారసులను తెచ్చి అందలాలు ఎక్కించారు. జనాలు కూడా వాటికి ఆమోదించారు. ఈ వారసత్వ రాజకీయాలకు అంకురార్పణ గాంధీ కుటుంబంలోనే మొదలైంది అని చెప్పాలి. పండిట్ నెహ్రూ దేశానికి తొలి ప్రధాని అయ్యారు. ఆయన తరువాత కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధాని అయ్యారు. ఆ తరువాత మనవడు రాజీవ్ గాంధీ ప్రధాని అయ్యారు. ఆ విధంగా చూస్తే ఒకే కుటుంబంలో మూడు తరాలు దేశానికి నాయకత్వం వహించడం అరుదైన విషయం. ఇక రాహుల్ గాంధీ కూడా ప్రధాని అయితే పండిట్ నెహ్రూ నుంచి నాలుగు తరాలు అత్యున్నత పదవిని అందుకున్నట్లు. ఆ అరుదైన రికార్డు సాధ్యమవుతుందో లేదో తరువాత చూడాలి. అయితే దేశంలో చాలా మంది ముఖ్యమంత్రులుగా ఉంటూ తమ వారసులను ఆ పదవిలో అధిష్టింప చేశారు. ఇక బీహార్ లో లాలూ ఫ్యామిలీలో ఒక అరుదైన ఘటన జరిగింది. 1989లో లాలూ తొలిసారి బీహార్ కి సీఎం అయ్యారు. ఆయన చాలా కాలం పాలించారు. అయితే గడ్డి కుంభకోణం కేసులో ఆయన అరెస్టు కావడంతో తన సతీమణిని సీఎం గా చేసి అప్పట్లోనే అందరినీ ఆశ్చర్యపరచారు. ఇది మూడు దశాబ్దాల క్రితం జరిగింది. అలా రబ్రీదేవి సీఎం అయ్యారు. ఆమె ఏమి పాలిస్తారు అనుకునే వారే ఆశ్చర్యపోయేలా భర్త లాలూ కంటే కూడా ఎక్కువ కాలం అంటే దాదాపుగా పదేళ్ళ పాటు పాలించారు. ఇలా భార్యభర్తలు ఇద్దరూ బీహార్ అత్యధిక కాలం పాలించారు. ఇక లాలూ తరువాత ఆయన చిన్న కుమారుడు తేజస్వి యాదవ్ ఆర్జేడీకి వారసుడిగా సిద్ధం అయ్యారు. తేజస్వి యాదవ్ తండ్రికి తగ్గ తనయుడిగా రాణిస్తున్నారు. ఆయన ఇప్పటికే ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. ఇక మిగిలింది ముఖ్యమంత్రి పదవి మాత్రమే. తాజాగా చూస్తే మహా ఘట్ బంధన్ తేజస్వి యాదవ్ ని సీఎం అభ్యర్థిగా ప్రకటించింది. దాంతో ఈ మహా ఘట్ బంధన్ కనుక బీహార్ ఎన్నికల్లో విజయం సాధిస్తే కచ్చితంగా తేజస్వి యాదవ్ సీఎం అవుతారు. ఈ విధంగా కనుక తేజస్వి యాదవ్ సీఎం అయితే మాత్రం ఒక అరుదైన రికార్డు దేశ రాజకీయాల్లో స్థాపించబడుతుంది. ఒకే కుటుంబంలో తల్లిదండ్రులు కుమారుడూ ముగ్గురూ సీఎం గా పనిచేసిన ఘనత కూడా లాలూ కుటుంబానికే దక్కుతుంది. లాలూ ఫ్యామిలీ అంటే ముఖ్యమంత్రుల కుటుంబం అని కూడా సార్ధక నామధేయం స్థిరపడుతుంది. గాంధీల ఫ్యామిలీ అంటే ప్రధానుల కుటుంబం అని ఎలా చెప్పుకుంటారో అలాగే లాలూ ఫ్యామిలీ కొత్త రికార్డుకు రెడీ అవుతోంది అన్న మాట. ఇక్కడ మరో విషయం ఉంది. తేజస్వికి ఒక కుమారుడు ఉన్నారు. అతని పేరు కూడా లాలూ యాదవ్. మరి రానున్న కాలంలో ఆ వారసుడు కూడా రంగంలోకి దిగితే మాత్రం లాలూ సకుటుంబ సపరివార సమేతంగా చీఫ్ మినిస్టర్లు కిందనే లెక్క అని అంటున్నారు. చూడాలి మరి ఈసారి బీహార్ ఎన్నికల్లో ఏ రిజల్ట్ వస్తుందో.

## మట్టి ఖర్చుల నిమిత్తం మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**40 వ డివిజన్, బాల భాస్కర్ నగర్ కు చెందిన షేక్ హుస్సేన్ (40) కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే సుజనా చౌదరి రూ 5 వేలను ఆర్థిక సాయం అందించారు షేక్ హుస్సేన్ లారీ క్లీనర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు శనివారం గుండెపోటు రావడంతో ఆకస్మికంగా మృతి చెందాడు నిరుపేద కుటుంబమైన వారికి ఆర్థిక సాయం అందించాలని మట్టి ఖర్చుల నిమిత్తం సాయం చేయాలని 40 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పీవీ చిన సుబ్బయ్య ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఆయన వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని కార్యాలయ సిబ్బందికి సూచించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో కార్యాలయ సిబ్బంది బాల భాస్కర్ నగర్ లోని మృతుని నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించిరూ 5 వేలు ఆర్థిక సాయం అందించారు ఎమ్మెల్యే సుజనా చౌదరి కి మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కూటమినేతలు మన్నెం నారాయణ శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది చింతా సృజన్ (బాబీ) సుజనా మిత్ర కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## జీవితంలో ఉండాలి!



పాటలోని పల్లవిగా
తోటలోని మల్లియగా
ఉండాలి జీవితంలో
మహోన్నత స్థానంలో
నింగిలోని తారకగా
సొగసులీను చంద్రికగా
ఉండాలి జీవితంలో
తావులీను మల్లికగా
పాల కడలి కెరటంగా
భాస్కరుని కిరణంగా
ఉండాలి జీవితంలో
శిరస్సుపై కిరీటంగా
లక్ష్యమే ధ్యేయంగా
స్నేహమే పవిత్రంగా
ఉండాలి జీవితంలో
విలువలు ఆభరణంగా

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, సెల్:
9966414580.

## బెంజ్ సర్కిల్ సర్వీస్ రోడ్డులో వర్షపు నీటి నిల్వలు ఉండకుండా శాశ్వత పరిష్కారం.... ఔట్ ఫాల్ డ్రైన్ నిర్మాణం

**నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని**
**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాలు**







**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బెంజ్ సర్కిల్ సర్వీస్ రోడ్డులో వర్షపు నీటి నిల్వలు ఉండకుండా శాశ్వత పరిష్కారం దిశగా నిర్మిస్తున్న ఔట్ ఫాల్ డ్రైన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా పటమటలంక, బెంజ్ సర్కిల్ సర్వీస్ రోడ్, రాణి గారి తోట, పరిసర ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బెంజ్ సర్కిల్ సర్వీస్ రోడ్, పటమటలంక వర్షపు నీటి నిల్వలను రోడ్డుపైన ఉండకుండా, డ్రైన్ ప్రవాహంలో ఎటువంటి ఆటంకం లేకుండా నిర్మిస్తున్న బెంజ్ సర్కిల్ సర్వీస్ రోడ్ ఔటఫాల్ డ్రైన్ లను కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షం పడినప్పుడల్లా బెంజ్ సర్కిల్ సర్వీస్ రోడ్, పటమటలంక, పరిసర ప్రాంతాలన్నీ వర్షపు నీటి తో ఉండకుండా శాశ్వత పరిష్కారానికై ఔట్ ఫర్ డ్రైవ్ నిర్ణయించి తద్వారా ఆ నీటిని బందరు కాలువలో చేర్చుటకు అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా నిర్మిస్తున్న ఔట్ ఫాల్ డ్రైన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పూర్తయ్యేలోపు వర్షం ఎప్పుడు పడినా మొన్సూన్ రెస్పాన్సీన్ టీం అప్రమత్తంగా ఉంటూ వర్షపు నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించాలని, అధికారులు పర్యవేక్షిస్తుండాలని అన్నారు. తదుపరి రాణి గారి తోట వద్దగల అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్న క్యాంటీన్లో వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు తమ తమ అన్న క్యాంటీన్ ను పరిశీలిస్తూ ఏ చిన్న మరమతునున్న వెంటనే 15 నిమిషాల వ్యవధిలో పూర్తి స్థాయిలో వాటి మరమ్మతులు చేయాలని, నోడల్ ఆఫీసర్లు తమ తమ అన్న కాంటీన్ ను ప్రతిరోజు కచ్చితంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పూజలు

**● శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో నాల్గవ రోజు కార్తీక మాస స్వామి వారికి అభిషేకాలు ● ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు**






**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో కార్తీకమాసం నాల్గవ రోజు స్వామివారికి పలురకాల పండ్ల రసాలతో పంచామృత అభిషేకాలు నిర్వహ ఇచ్చినట్లు ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర శాస్త్రి, సహా అర్చకులు చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ లు తెలిపారు, శనివారం భీమనవారి పేట మిల్క్ ప్రాజెక్ట్ ఎదురుగా వేంచేసి ఉన్న శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి ప్రాంగణంలో ఉన్న పుట్ట వద్ద నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవస్థానంలో అభిషేకా లు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేకువ జాము నుండి స్వామివారికి వివిధ రకాల పండ్ల రసాలతో ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు అభిషేకాలు జరిగాయని ఈ సందర్భంగా వారు తెలిపారు , నిత్యం ప్రతిరోజు సాయంకాల ప్రదోషకాలంలో ఆకాశదీప కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు, స్వామివారికి నిత్యం కైంకర్యాలు ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని అన్నారు, ప్రతిరోజు ఒక్కో ద్రవ్యముతో స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తూ దాని యొక్క తాత్పర్యాన్ని భక్తులకు వివరించడం జరుగుతుందని వారు తెలిపారు, , భక్తులు ప్రతిరోజూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపాకటాక్షాలు తీర్థప్రసాదాలను స్వీకరించవలసిందిగా కోరుచున్నామని అన్నారు, శనివారం నాగల చవితిని పురస్కరించుకొని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు, అనంతరం ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, సహాయచకులు చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ నేతృత్వంలో వెలంపల్లి కి శేష వస్త్రాన్ని కప్పి వేదమంత్రోచరణతో ఆశీర్వాదాన్ని అందజేశారు, ఈ కార్యక్రమం నిర్వహణ ఆలయ కమిటీ వారి పర్యవేక్షణలో జరుగుతుందని తెలిపారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలి


**అధికారులు మొంత తూఫాన్ సందర్భంగా అప్రమత్తంగా ఉండాలి**
**విజయవాడ నగరపాలక సంస్థ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని, అధికారులు మొంత తూఫాన్ సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని, విజయవాడ నగరపాలక సంస్థ ధ్యానచంద్ర శనివారం విజయవాడ రెవిన్యూ శాఖా, వీఎంసి శాఖదిపతులు, సిబ్బంది తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో రెవిన్యూ శాఖా తో సమన్వయము లో మొంత తూఫాన్ సమయం లో ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని చూసుకోవాలి, వెలగలేరు, ప్రకాశం బ్యారేజ్ వద్ద ఏమినిటీ ను విధుల్లో ఉంచి, ప్రతి గంటకి బుడమేరు మరియు కృష్ణ నాది నేటి మట్టం నివేదిక సమర్పించాలని అన్నారు. వీఎంసి సభంధిత సమస్యలు తెలిచేయడానికి 24ల7 కంట్రోల్ రూము ఏర్పాటు చెయ్యాలని అన్నారు. పునరావాస కేంద్రాలు పూర్తి స్థాయి లో అందుబాటులో ఉంచాలని అన్నారు. కొండప్రాంతాలలో, లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అసురక్షితమైన హోర్డింగలు, ఫ్లెక్సీలు తొలగించాలని అన్నారు. ప్రతి సచివాలయం ఏమినిటీ, శనిటరీ, ప్లానింగ్ సెక్రటరీలు సంయుక్త పరిశీలన చేసి ప్రమాదకరమైనవీ గుర్తించి, ఆ సమస్యలను వెంటనే గుర్తించి, పరిష్కరించాలని అన్నారు. అంతేకాకుండా రాపిడ్ రేపోన్స్ టీం ను ఏర్పాటు చేసుకోవాలని, ఏమైన సమస్య వచ్చినచో వెంటనే ఆ సమస్యను పారిష్కరించేల చర్యలు తీసుకోవాలని, ప్రమాదకరమైన వృక్షలను ఉద్యానవనం శాఖా వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి నీవేదిక ను కమిషనర్ కు సమర్పించాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఆర్ డి ఒ కె. చైతన్య, ఈస్ట్, వెస్ట్, నార్త్ యం ఆర్ ఒ లు, వీఎంసి శాఖదిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వసంత చొరవతో లోకల్ లారీ ఓనర్లు డ్రైవర్లు న్యాయం

**నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింప చేసిన ఎమ్మెల్యే**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):**బూడిద టెండర్ రద్దు చేయాలనీ 37 రోజుల నుంచి రిలే దీక్షలు చేస్తున్న లోకల్ లారీ ఓనర్లు, డ్రైవర్లు దీక్షలు విరమించారు. వారి చేత మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ శనివారం దీక్షలను విరమింప చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఏన్టీటీపీఎస్ యాజమాన్యం బూడిద తరలించే విషయంలో టెండర్లు పిలిచిన కారణంగా స్తబ్దత ఏర్పడి లోకల్ ట్రాన్స్పోర్టర్లు సమ్మె చేస్తున్నారన్నారు. దీనిపై అసెంబ్లీలో మాట్లాడి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. స్థానిక లారీ ఓనర్లు, వర్కర్ల ఉద్యమానికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పూర్తిగా మద్దతు ఇచ్చినట్లు వెల్లడించారు. లారీ ఓనర్లు న్యాయమైన డిమాండ్లను దృష్టిలో ఉంచుకుని వారి పోరాటానికి ప్రత్యక్షంగా అండగా నిలిచినట్లు వెల్లడించారు. ఈ సమస్యపై మంత్రి తో పలు దఫాలుగా చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. బూడిద తరలింపుకు టెండర్లు పిలిచి కాంట్రాక్టు సంస్థకు అప్పగించడం విధాన పరమైన నిర్ణయం అన్నారు. కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు ఇది జరిగిందన్నారు. రాష్ట్రంలోని ఇతర విద్యుత్తు ఉత్పాదన సంస్థలలో కూడా ఇదే విధంగా టెండర్లు పిలిచి బూడిదను తరలిస్తారన్నారు. దీనిపై స్థానిక లారీ ఓనర్లు ఉపాధి కోల్పోతున్న సమస్యను వివరించగా, ఏన్టీటీపీఎస్ కాలుష్య ప్రభావిత గ్రామాల్లోని లారీలకు ప్రతి వారం 3 లారీల చొప్పున ఉచితంగా. లోడింగ్ చేసేందుకు ఒప్పందం జరిగిందన్నారు. లోకల్ వారికి నెలకు 12 లారీల చొప్పున ఉచితంగా బూడిద ఇస్తామని కాంట్రాక్టు సంస్థ ఇచ్చిన హామీ మేరకు దీక్ష విరమింపజేసినట్లు వెల్లడించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తానని పేర్కొన్నారు. సమస్య పరిస్కారం కోసం కృషి చేసిన ఎంపీ కేశినేని చిన్నికి, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకు లోకల్ లారీ ఓనర్లు, డ్రైవర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితురాలికి 48 వ డివిజన్ కార్పొరేటర్ చేయూత



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 48 వ,శానిటరీ డివిజన్ లో పని చేస్తున్న. పి. పద్మ పారిశుద్ధ్య కార్మికురాలు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు ప్యాక్చర్ అవ్వడంతో ఇంటివద్దే ఉంటుంది. సమాచారం అందుకున్న స్థానిక కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మి, పెద్ద బాబు దంపతులు బాధితురాలు ఇంటికి వెళ్లి ఆమె కుటుంబానికి 25 కేజీల బియ్యం, మరియు నిత్య అవసరాల సరుకుల కొరకు నగదు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దంపతులతో పాటుగా స్థానిక శానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళ కు వినికిడి యంత్రం బహుకరణ


## ఎన్డీఏ కార్యాలయంలో అందజేసిన కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు చేయూత నందిస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తుంది. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో "అలింకో" మచిలీపట్నం వారి సహకారంతో పశ్చిమ లోని వికలాంగులకు ఉపకరణాలను అందజేస్తున్నారు. 46వ డివిజన్, లంబాడీ పేట కు చెందిన మహిళ రాయి నాగమణి(49) వినికిడి సమస్యతో బాధపడుతుంది , తనకి వినికిడి యంత్రం అందజేయాలని ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా శనివారం కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ సుజనా మిత్రా కోఆర్డినేటర్లతో కలిసి అందజేశారు ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో సుజనా మిత్రా కోఆర్డినేటర్లు, కూటమి నేతలు పశ్చిమలో వినికిడి లోపం ఉన్న వారిని, దివ్యాంగులను గుర్తించి వారికి పరికరాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారువినికిడి సమస్యతో బాధపడుతున్న తనకు వినికిడి యంత్రాన్ని అందజేయడంతో బాధిత మహిళ రాయి నాగమణి ఎమ్మెల్యే సుజనా చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజనా మిత్రా కోఆర్డినేటర్లు సప్ప్రాశ్రీనివాస్దొడ్ల రాజా, తిరుపతి రెడ్డి, కొల్లి దుర్గారావు, యలమంచిలి ఫణీంద్ర, పుప్పాల భవాని, హైమావతి, శివ కుమారి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుజనా చౌదరి ఔదార్యం

## ఫుల్ స్టక్ జావాతో ఉత్తమ కెరీర్




**విజయవాడ పశ్చిమ, అక్టోబరు 25:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఫుల్ స్టక్ జావాలో ప్రావీణ్యం సాధించడం ద్వారా విద్యార్థులు సాఫ్ట్వేర్ డెవలపర్, వెబ్ డిజైనర్, సిస్టమ్ అనలిస్టులుగా తమ కెరీర్ను బలోపేతం చేసుకోవచ్చని హైదరాబాదుకు చెందిన ప్రముఖ టెక్ లీడ్ (టి.సి.ఎస్) జి.నవీన్ అన్నారు. కె.బి.ఎన్. డిగ్రీ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'హ్యాండిల్ రియల్ టైం ప్రాజెక్ట్స్ ఇన్ ఇండస్ట్రీ యూజింగ్ ఫుల్ స్టక్ జావా' అనే అంశంపై గెస్ట్ లెక్చర్ శనివారం నిర్వహించారు. రిసోర్స్ పర్సన్గా పాల్గొన్న నవీన్ మాట్లాడుతూ విద్యార్థులకు పరిశ్రమలో రియల్ టైమ్ ప్రాజెక్టులు ఎలా రూపుదిద్దుకుంటాయో వివరించారు. ఫ్రంట్ ఎండ్, బ్యాక్ ఎండ్ ఇంటిగ్రేషన్, డేటాబేస్ మేనేజ్మెంట్, స్ప్రింగ్ బూట్ వంటి ఆధునిక సాంకేతికతల వినియోగం గురించి వివరించారు. విద్యార్థులు పరిశ్రమలో ఉపయోగించే ప్రాజెక్ట్ డెవలప్మెంట్ ప్రక్రియపై అవగాహన పెంపొందించుకోవాలని, ప్రాక్టికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ నైపుణ్యం ఐటీ పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలను విస్తరించడమే కాకుండా, రియల్ టైమ్ ప్రాజెక్టులపై పనిచేయగల ప్రాక్టికల్ అనుభవాన్ని కూడా కల్పిస్తుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ పారిశ్రామిక అవసరాలకు తగిన సాంకేతిక నైపుణ్యాలను విద్యార్థులు పెంపొందించుకోవాలన్నారు. హిందూ హై స్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ పాఠ్యపుస్తకాల పరిధి దాటి వర్తమాన ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు అధ్యయనం, పరిశోధన చెయ్యాలన్నారు. పి.జి కంప్యూటర్స్ విభాగాధిపతి డాక్టర్ వి.టి.రామ్ పవన్ కుమార్, పి.జి. కోర్సెస్. డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



# కావలి ఎడవల్లిలో నేడు మంత్రి ఆనం పర్యటన

## ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర డైరెక్టర్ అబ్బూరి, సిఐ వేమారెడ్డి

**అనుమసముద్రంపేట అక్టోబర్ 25 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండలం కావలి ఎడవల్లి గ్రామంలో ఆదివారం ఉదయం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల సందర్భంగా వస్తున్నందున ఏపీ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు సంఘం సీఐ వేమారెడ్డిలు జిల్లా మాజీ తెలుగు యువత అధ్యక్షులు గ్రామ నాయకులు ఏలూరి మాలాద్రి నాయుడుతో శనివారం ఏర్పాట్లపై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కావలి ఎడవల్లి గ్రామంలో రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేతుల మీదుగా కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న శ్రీ కోదండరామస్వామి వారి దేవస్థాన పనులకు భూమి పూజ కార్యక్రమం 51 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న మంచినీటి పథకానికి శంకుస్థాపన, అలాగే



గ్రామంలో 31 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంటు రోడ్ల ప్రారంభోత్సవాలు అలాగే మరికొన్ని సిమెంట్ రోడ్ల శంకుస్థాపనలు మంత్రి ఆనం చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఏఎస్పేట మండలంలోని గ్రామాల్లో 76 దేవాలయాలకు ఒక్కొక్క దేవాలయానికి మరమ్మత్తుల నిమిత్తం ఐదు లక్షల రూపాయల చొప్పున రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు కావలి ఎడవల్లి లో జరిగే దేవాలయం శంకుస్థాపన తోపాటు మండలంలోని అన్ని దేవాలయాల మరమ్మత్తుల పనుల కోసం లాంఛనంగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు దేవాలయాల మరమ్మత్తుల కోసంనిధులు మంజూరు చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఆయా గ్రామాల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కావలిఎడవల్లిలో ఆదివారం జరిగే కార్యక్రమాలకు మండలంలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పేట ఎస్సై ఏ సైదులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత



**మచిలీపట్నం అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థి దశలోనే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచాలని పిఎం కేంద్రీయ విద్యాలయ ఇన్చార్జి ప్రిన్సిపల్ జాలాది సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక పీఎం కేంద్రీయ విద్యాలయాలో ఐటీసీ, వావ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థుల నుంచి పాత పుస్తకాలు పేపర్లు సేకరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు పెంచడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు పిల్లలలో అవగాహన కల్పించడానికి ఐ టి సి, వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ (వావ్) వారి ఆధ్వర్యంలో ఇంటర్ స్కూల్ రీసైకిలింగ్ ఛాంపియన్షిప్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అత్యధికంగా 26 కేజీల బరువు గల పాత పుస్తకాలను అందించిన ఒకటో తరగతి ఏ సెక్షన్ విద్యార్థి కే.బి ముగీలు కు ప్రథమ బహుమతిని అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు తయారు చేయాలంటే చెట్లను నరకాల్సిన అవసరం ఉందని అలా పర్యావరణాన్ని పరిరక్షించే చెట్లను కాపాడడానికి విద్యార్థి దశలోనే పిల్లలు వారి పాత పుస్తకాలను ఇచ్చి కొన్ని చెట్లు కాపాడుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వావ్ ప్రతినిధి బి రాజు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్నేహితుని ప్రాణానికి రక్తాన్ని ధారపోసిన సాటి నేయుడు....



**గుంటూరు అక్టోబర్ 25 ( వార్తాప్రభ ప్రతినిధి):-** నిజజీవితంలో మనిషికి...మనిషికి తోడుండి ఐకమత్యంతో ఎన్ని ఆటంకాలు ఎదురైనను సునాయాసంగా ఛేదించవచ్చుననటానికి ఖాకీ ఉద్యోగులే నిదర్శనం... వివరాల్లోకి వెళ్ళితే గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కె.ప్రసాద్ తన బ్యాచ్ మేట్ అయిన ఓ హెడ్ కానిస్టేబుల్ కి గుండె ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరమైన సందర్భానా తన స్నేహితుడైన కె.ప్రసాద్ కు సమాచారాన్ని చేరవేయడంతో చలించిపోయిన ప్రసాద్ ఉన్న ఫణంగా స్పందించి తమ అధికారులకు విషయాన్ని తెలియపరిచి హాస్పిటల్ లో ప్రాణాపాయం స్థితిలో ఉన్న తన ప్రాణమిత్రునికి ఆఘమేఘాలపై వెళ్ళి నిర్దేశింపబడిన సమయానికి తన రక్తాన్ని అందించి మిత్రునికి గుండె ఆపరేషన్ కు దోహదపడి తన అపారమైన స్నేహితుడుని కాపాడుకోగలిగినారు. గుండె ఆపరేషన్ విజయవంతమౌవటంతో ఇరువురు ఆనంద భాష్పాలను చెమటోడ్చిన కళ్ళతో వారి స్నేహ భావాన్ని పాల్పంచుకున్నారు. అందుకే మన పెద్దలు అంటుంటారు...సమాజంలో కుల మతాలకు అతీతంగా, బీదవాడు ధనికులు అంటూ తారతమ్యం లేకుండా ఒకరికొకరు కలిసి మెలిసి ఉంటే కలదు సుఖమని....

## అనుమతులు లేకుండా నడుస్తున్న కెవిఎస్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి.

***నిబంధనలకు విరుద్ధంగా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన కెవిఎస్ ప్లెక్స్ లను తక్షణమే తొలగించాలి.***



కాకినాడ: **అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ జిల్లాలో కాకినాడ నగరం శ్రీరామ్ నగర్ లో ఉన్న కెవిఎస్ జూనియర్ కళాశాల ను తక్షణమే మూసివేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం గంగా సూరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా శ్రీనగర్లో కెవిఎస్, డి కె వి ఎస్ పేర్లు చెప్పి కళాశాల నిర్వహిస్తున్న కళాశాలపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఐదు సంవత్సరాలు గడుస్తున్నా జూనియర్ కళాశాలకు అనుమతులు లేకుండా నడుస్తున్న ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు కనీసం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇప్పటికే మూడుసార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు విచ్చలవిడిగా నిబంధన లేకపోయినా వ్యవహరిస్తున్నారని అన్నారు. కాకినాడ నడిబొడ్డులో జిల్లా కేంద్రంలో ఎంత దుర్మార్గంగా ప్రైవేటు కళాశాలలో నిర్వహిస్తున్న జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం వెనక ఆంతర్యం ఏంటని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశ్నించారు. తక్షణమే ఈ కళాశాల నిబంధనలకు విరుద్ధంగా ఉన్నందున ఈ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు ఏ వాసుదేవ్, నగర నాయకులు కరుణ్, గమినివేల్ , మణికంఠ, కుమార్,బ్లెసి,తేజ,దిపిక,అనుష తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన జీవనం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి

**జిల్లా కలెక్టర్ సతీమణి పృథ్వి కళ్యాణి.**



**మచిలీపట్నం అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యవంతమైన జీవనం కోసం ప్రతి ఒక్కరూ పెరట్లో మొక్కలు పెంచాలని జిల్లా కలెక్టర్ సతీమణి పృథ్వి కళ్యాణి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం నగరంలోని గాంధీనగర్ ఉదయపు నడక మిత్రమండలి భవనంలో ఏపీ యోగాసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా తరగతుల్లో జిల్లా కలెక్టర్ సతీమణి కుటుంబ సభ్యులతో కలిసి యోగాసనాలు, ప్రాణాయామాలు చేశారు. అనంతరం వారు యోగా సభ్యులతో కలిసి మంచినీటి సీసాలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతోపాటు వాటిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం వలన స్వచ్ఛమైన గాలి లభించడం లేదన్నారు. మొక్కల పెంచడం వలన స్వచ్ఛమైన ఆక్సిజన్ ప్రతి ఒక్కరికి లభించి ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు రమేష్, వడ్డీ శ్రీనివాసు, సమాచార శాఖ వెంకటేశ్వర ప్రసాదు, అశోక్ మాస్టర్, ఆర్ డి ప్రసాద్, జగన్ , రేఖా, రాజకుమారి, సౌమ్య , కళ్యాణి తదితర యోగా సభ్యులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ట్రావెల్స్ ను తనిఖీ చేసిన పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్



**కనిగిరి అక్టోబర్ 25 వార్తా ప్రభ ప్రతినిధి** ప్రయాణికుల భద్రత దృష్ట్యా పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ శనివారం ప్రైవేట్ ట్రావెల్ పై ప్రత్యేక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ ఎం భీమానాయక్ మాట్లాడుతూ నిబంధనలు పాటించని ప్రైవేట్ ట్రావెల్ పై చట్టపరమైన చర్యలు తప్పు అని హెచ్చరించారు ప్రమాద సమయాల్లో ప్రయాణీకులు సురక్షితంగా బయటపడటానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లు బస్సులలో ఉన్నాయా లేదా అనే అంశంపై పోలీసులు ప్రధానంగా దృష్టి సారించారు. అత్యవసర సమయాల్లో సులభంగా తెరవడానికి వీలుండే అత్యవసర తలుపుల పనితీరును, అలాగే కిటికీల అద్దాలను బద్దలు కొట్టడానికి ఉపయోగించే గాజు బ్రేకర్లు ప్రతి బస్సులో అందుబాటులో ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. లగేజ్ కంపార్ట్మెంట్లలో మండే పదార్థాలు లేదా చట్టవిరుద్ధ వస్తువులు ఏవైనా రవాణా అవుతున్నాయని జాగ్రత్తగా పరిశీలించారు. బస్సు యొక్క రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫిట్నెస్ సర్టిఫికెట్, డ్రైవర్ లైసెన్స్ మరియు ఇతర అనుమతులను కూడా పరిశీలించారు. అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని, గడువుముగిసిన అగ్నిమాపక పరికరాలను వినియోగించరాదని మరియు వాటిని ఉపయోగించే విధానము పూర్తీ స్థాయిలో తెలుసుకోవాలని డ్రైవర్స్ కు సూచించారు. తనిఖీల్లోడ్రైవర్లకు రవాణా శాఖ నిబంధనల ప్రకారం ఉంచుకోవాలన్నారు. అలాగే, వెంటనే ఆ లోపాలను సరిదిద్దుకోవాలని, లేనిపక్షంలో బస్సులను రోడ్లపై తిరగడానికి అనుమతించబోమని సిఐ భీమానాయక్ హెచ్చరించారు. పామూరు ఎస్సై టి కిషోర్ బాబు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జనసేన పార్టీ కు కట్టబెట్టనున్న అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ ?



**మచిలీపట్నం అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ పదవిని జనసేన పార్టీకు కట్టబెట్టనున్నారు. ఏ మాయ జరిగిందో తెలియదు గానీ, ఎవరు ఎవరితో సంప్రదింపులు జరిపారో కానీ చివరకు జనసేన పార్టీ కు చెందిన వంపుగడల చౌదరికి మచిలీపట్నం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ పదవిని కట్టబెట్టడానికి లైన్ క్లియర్ అయినట్లుగా తెలుస్తోంది. మచిలీపట్నం అర్బన్ బ్యాంకు నూతన పాలకవర్గాన్ని ఎంపిక చేసినప్పుడు వైస్ చైర్మన్ పదవిని చౌదరి కు ఇవ్వడానికి అంగీకరించినట్లు తెలిసింది. పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి పంపుగడల చౌదరి హాజరయ్యారు. అయితే ఆయనను ఆ సమావేశంలో వైస్ చైర్మన్ గా ప్రకటించకపోవడంతో ప్రమాణ స్వీకారం చేయకుండానే ఆయన ఆ సమావేశం నుండి వెన్ను తిరిగారు. కాగా జనసేన పార్టీకు చెందిన వంపుగడల చౌదరికి అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ పదవిని ఇవ్వనున్న తరుణంలో ఆ పార్టీకి చెందిన పట్టణ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బ్యానర్లు ఏర్పాటు చేసి అర్బన్ బ్యాంక్ ప్రమాణ స్వీకార వేదికకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. అక్కడ వైస్ చైర్మన్ పదవిని వంపుగడల చౌదరి కు ప్రకటించకపోవడం పట్ల చౌదరి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ తాను దళితుడైనందువలనే తనకు వైస్ చైర్మన్ పదవి ఇవ్వకుండా అవమానపరిచారని విచారణ వ్యక్తం చేశారు. ప్రమాణ స్వీకారానికి ముందుగా తనకు తమ నాయకులు బండి రామకృష్ణ, అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ పదవిని ఖరారు చేస్తామని హామీ ఇచ్చి చెప్పడంతో తాను ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్లానని అయితే అక్కడ జరిగింది వేరుగా ఉందని అందువలన తాను ప్రమాణ స్వీకారం చేయకుండానే సమావేశాన్ని బాయ్ కట్ చేశానని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏం జరిగిందో తెలియదు కానీ పంపుగడల చౌదరికి మచిలీపట్నం అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ ఇవ్వడానికి నాయకులందరూ అంగీకరించినట్టు తెలుస్తోంది.

## సీబీసీ ఆధ్వర్యంలో జీవిఆర్,ఎస్ మహిళా డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత అవగాహన కార్యక్రమం



**గుంటూరు, అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి):** సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ ) ఆధ్వర్యంలో గుంటూరులోని గోగినేని వెంకటేశ్వరరావు , శైలజ (జీ.వి.ఆర్ , ఎస్) మహిళా డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత అవగాహన, స్వచ్ఛోత్సవ్-2025 మరియు మొక్కలు నాటే కార్యక్రమాలను ఈరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, రోజువారీ జీవితంలో స్వచ్ఛత అలవాట్లను అలవరచుకోవాలని విద్యార్థులకు సీబీసీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్. రమేష్ చంద్ర పిలుపునిచ్చారు. స్వచ్ఛతే సేవ కార్యక్రమాలకు మహిళా విద్యార్థులు ప్రచారకర్తలుగా బాధ్యత వహించాలని ఆయన సూచించారు. నిర్లక్ష్యంగా పారేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు ప్రపంచవ్యాప్తంగా మానవాళికి ఎలా పెను



సమస్యగా మారాయో రమేష్ చంద్ర వివరించారు. స్వచ్ఛతే సేవ -2025 కింద గ్రామీణ స్థాయిలో వ్యర్థాల వర్గీకరణను ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో సరిగా వేరుచేయని వ్యర్థాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై సమాజంలో అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. మహిళల భద్రత, పరిశుభ్రత, సౌకర్యాలను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి స్థాయిలో చర్యలు తీసుకుంటోందని రమేష్ చంద్ర తెలిపారు. పాఠ్యఅంశాలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు స్వచ్ఛోత్సవ్%-%2025 కార్యక్రమంలో సీబీసీ బహుమతులను అందజేసింది. ఈ సందర్భంగా రమేష్ చంద్ర విద్యార్థులను స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. "అమ్మ పేరిట ఒక మొక్క" కార్యక్రమం కింద కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి. జెమీమా, అధ్యాపకులు జె. క్రాంతి, జి. నాగరాజు, విద్యార్థినులు కూడా స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన సేవకుడి కుటుంబానికి సేవకుల చేయూత.



**మచిలీపట్నం అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గత నెల సెప్టెంబర్ 21న చల్లపల్లి హైవే లో రోడ్డు ప్రమాదము మరణించిన పాస్టర్ ప్రేమ్ రాజు కుటుంబానికి అండగా మచిలీపట్నం సేవకులు సహాయం చేశారు. వారి కుటుంబానికి అండగా మేమున్నామని ధైర్యాన్ని కల్పించారు. ఆంధ్ర ,తెలంగాణ నలుమూలల నుండి మచిలీపట్నం పాస్టర్స్ అసోసియేషన్ సేవకులు బండి రామకృష్ణ తో కలసి లక్ష రూపాయలు ఆ కుటుంబానికి చేయూత అందించారు. అదేవిధంగా ఆర్కే వారి బిడ్డల చదువుల కొరకు తన వంతుగా సహాయాన్ని అందిస్తామని , పాస్టర్ కుమార్తె చదువుకై వారి కాలేజీలో ఉచితంగా విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు. ఇలా పాస్టర్స్ అందరూ కలిసి పనిచేయడం చాలా సంతోషం పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు ఐపీసీ కరుణ్ కుమార్ , చాట్ల వెస్లీ ,కొండేటి డానియల్ రాజు , టీవీ జాషువా , విక్టర్ పాల్ , అర్జ సురేష్ , సంతోష్ , కంఫర్ట్. విజయ్ ,లాజరస్ , బందారు జాకబ్ , జై రాజు ఇంకా అనేకమంది దైవజనులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వజన ఆసుపత్రికి సీలింగ్ ఫ్యాన్లు విరాళం.




**మచిలీపట్నం అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి శనివారం నాలుగు సీలింగ్ ఫ్యాన్ లను అంబులెన్స్ డ్రైవర్లు విరాళంగా ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ ఆశాలతకు అంబులెన్స్ డ్రైవర్లు విరాళంగా ఇచ్చిన సీలింగ్ ఫ్యాన్ లను అందించారు. ఈ సందర్భంగా ఆశాలత ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు సహాయార్థం ఫ్యాన్లు విరాళంగా ఇచ్చిన సమ్మద్, రాంబాబును అభినందించారు. అదేవిధంగా ఇద్దరు ప్రొఫెసర్లకు డిప్యూటీ సూపర్డెంట్ లుగా అవకాశాన్ని కల్పించారు. ఈఎన్టి ప్రొఫెసర్ లీలా ప్రసాద్ ,చర్మవ్యాధుల ప్రొఫెసర్ డిఎస్ఎస్ శ్రీనివాస్ లకు డిప్యూటీ సూపర్డెంట్ లుగా అవకాశాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎమ్ఓ నిరంజన్, డిప్యూటీ సూపర్డెంట్ శ్రీనివాస్, నర్సింగ్ గ్రేడ్ వన్ ఆశాసజిని, గ్రేడ్ 2 రూత్ మేరీ ,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలకు సెలవులు.



**మచిలీపట్నం అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 28, 29, 30 తేదీలలో జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు దినాలుగా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. మోంత తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి 3 రోజులపాటు సెలవు దినాలుగా ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు జిల్లాలోని సాంఘిక సంక్షేమ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులందరూ ఈనెల 26 వ తేదీ ఆదివారం సాయంత్రంలోగా వారి వారి ఇండ్లకు వెళ్లే విధంగా పర్యవేక్షించాలన్నారు. ఈ విషయమై క్షేత్రస్థాయిలో సజావుగా అమలయ్యే విధంగా జిల్లా విద్యాధికారి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## బందరులో ఘనంగా నాగుల చవితి పర్వదినం.




**మచిలీపట్నం అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నాగుల చవితి పర్వదినాన పురస్కరించుకొని శనివారం బందరులో పలుచోట్ల పుట్టలు వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నాగేంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చలిమిడి వడపప్పు, ఆవు పాలు, కోడిగుడ్లు, నువ్వుల చిమ్మిరి, సీతాఫలాల గుజ్జు, త్యాగలు బుర్రగుజ్జు, అరటి పండ్లు, జామకాయలు, బెల్లం, మొదలగునవి పుట్ట వద్ద నాగేంద్ర స్వామికి సమర్పించారు. సుల్తానగరంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం వద్ద జనం కోసం ఏర్పాటుచేసిన పుట్టయందు పాలు పోసి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. పత్తులాబాదు వంతెన వద్ద నెలకొల్పిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పుట్ట యందు మహమ్మదీయులు కూడా పాలు పోసి ప్రసాదాలు స్వీకరించారు. పరమత సహనాన్ని చూపించారు. హౌసింగ్ బోర్డ్ పార్కులో ఉన్న పుట్ట వద్ద భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పాలు పోసి స్వామివారికి నైవేద్యాలు పెట్టారు. ఇంకా పలుచోట్ల పుట్టల వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నాగేంద్ర స్వామికి మొక్కుబడులు చెల్లించారు.

# ఎక్సైజ్ అధికారుల కళ్ళకు గంతలు

- ఎక్సైజ్ పై సిండికేట్ హవా
- బెల్టు షాపులు నిర్వహిస్తున్నా చర్య శూన్యం
- ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న వైనం





**కాకినాడ, అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వారంతా మద్య నిషేధం అబ్కారీ శాఖలో వేలకు వేలు జీతాలు తీసుకుంటున్న పర్యవేక్షణ అధికారులు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నడుచుకోవడమే కాదు, వాటిని దాటి ప్రవర్తిస్తే చర్యలు తీసుకోవాల్సింది పోయి కాసుల కక్కుర్తితో కళ్లు మూసుకుంటున్నారు. వివ రాల ప్రకారం కాకినాడ నగరంలో గత కొంతకాలంగా పలు మద్యం దుకాణాలు ప్రభుత్వ నిబంధనల మేరకు సమయపాలన పాటించకుండా విక్రయాలు సాగిస్తున్నాయి. వీటికితోడు తమ దుకాణాల్లో మద్యం లూజ్ అమ్మకాలు సాగిస్తూ బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నాయి. అయితే వీటి విషయమై గత కొంతకాలంగా పత్రికల్లో కథనాలు వెలువడుతున్నా అవేమీ తమకు పట్టనట్టుగానే ఎక్సైజ్ అధికారులు ప్రవర్తించడం కొసమెరుపు.ఈ విషయమై సమాచార హక్కు చట్టం (ఆర్.టిఐ) ద్వారా సమాచారం కోరగా ఏఒక్క దుకాణానికి లూజు విక్రయాలు సాగించడానికి అనుమతులేవని, అంతేకాకుండా బెల్టుషాపులు నిర్వహణకు (బ్రాందీ షాపులలో కూర్చుని మద్యం సేవించుటకు) అనుమతులు ఇవ్వలేదని జిల్లా ఎక్సైజ్ శాఖ పర్యవేక్షణాధికారి కృష్ణకుమారి లేఖద్వారా బదులు ఇవ్వడం కొసమెరుపు.అయితే దీనికి విరుద్ధంగా కాకినాడ నగరంలో కొందరు ఎక్సైజ్ సిబ్బంది సిండికేట్ చేతిలో కళ్లెంగా మారారని పలువురు విమర్శిస్తున్నారు. కాకినాడ సినిమా రోడ్లో శ్రీటెన్ ఎదురుగా ఉన్న వైన్స్,గాంధీనగర్ సుబ్బయ్య హోటల్ ఎదుట ఉన్న దుకాణంతోపాటు కచేరిపేటలోని యూటిఎఫ్ పక్కన గల మద్యం దుకాణాల్లో బెల్టు షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారు.కానీ సౌత్ ఎక్సైజ్ అధికారులకు మాత్రం ఈ వ్యాపారాలు కనిపించకపోవడం విశేషం.నిబంధనలు అతిక్రమిస్తున్న మద్యం దుకాణాలపై చర్యలు ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేసినా ఆ జీవో ఆధారంగా చర్యలు తీసుకోకుండా జీవోను బూచిగా చూపించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ వారి జేబులు నింపుకుంటున్నారని వినికిడి. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి అవినీతి పరులైన వీటిని ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఎంపీపై కొలకపూడి వ్యాఖ్యలు అర్ధరహితం

**రాష్ట మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఫైజాన్**



**గొల్లపూడి, అక్టోబర్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):** విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని) పై తిరువూరు శాసనసభ్యులు కొలకపూడి శ్రీనివాసరావు చేస్తున్న వ్యాఖ్యలు అర్ధరహితమని వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఫైజాన్. ఈ సందర్భంగా విడుదలచిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ తెలుసు శ్రీనివాసరావు ఎవరో ఎక్కడి నుంచి వచ్చారో ఎవ్వరికి తెలియదు, కాని చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ మిమ్మల్ని తిరువూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యే నువ్వు చేసిందని అన్నారు. చదువుకున్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని నమ్మి మీకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అసత్య ఆరోపణలు అర్ధరహిత వ్యాఖ్యలు చేయడం సరికాదని హితవు పలికారు. తిరువూరు ప్రజలను మోసం చేయడాన్ని చూస్తే చాలా బాధగా ఉందని, విజయవాడ పార్లమెంట్లో తిరువూరు ఎమ్మెల్యేగా పక్కనుండి తన వంతు సహాయ సహకారాలు అందించి మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించినటువంటి చిన్ని మీరు చేయటం చాలా బాధాకరం అన్నారు. వైసిపి కి కోర్టుగా మారిన మీరు తెలుగుదేశం పార్టీలో ఉండే అర్హత గానీ అవకాశం గానీ లేదు ఎంతో కష్టపడి ఎన్నో ఇబ్బందులు పడి గత ఐదేళ్లు వైయస్సార్ గవర్నమెంట్ లో ఇబ్బంది పడిన కార్యకర్తలను తోడు ఉండాల్సింది పోయి తెలుగుదేశం కార్యకర్తలని వెన్నుపోటు పొడిచినటువంటి మీరు మా నియోజకవర్గానికి గాని మా జిల్లాకి గాని మీరు ఉండే అర్హత లేదు మీలాంటి వ్యక్తులు సమాజంలో చాలా ప్రమాదకరం చేసినటువంటి తప్పును ఒప్పుకొని క్షమాపణ కోరి మీ దారి మేము చూసుకుంటే తెలుగుదేశం తిరువూరు ప్రజలను న్యాయం చేసినటువంటి వ్యక్తి అవుతారు మీ మాటను నమ్మటానికి తెలుగుదేశం కార్యకర్తల సిద్ధంగా లేరు నిరాకరణమైనటువంటి ఆరోపణలు సాక్ష్యం లేనటువంటి ఆరోపణలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు మిమ్మల్ని తరిమి తరిమి తిరువూరు ప్రజలే పంపే రోజులు దగ్గరలో ఉన్నాయి విజయవాడ పార్లమెంట్ సభ్యులు చిన్ని తెలుగుదేశం పార్టీకి గాని మీతో చెప్పించుకునే గతి పట్టలేదు కేశినేని ఫౌండేషన్ స్థాపించి ఎంతోమందికి ఉచిత క్యాంపులు పెట్టి మెడికల్ క్యాంపులు పెట్టి ప్రజలను ఆదుకునే వ్యక్తి కేశినేని శివనా చిన్ని అలాంటి వ్యక్తిపై బురద జిల్లాలని చూస్తే మేము అందరం చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు.

# ప్రార్థన చేసే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న

- దంతాలపల్లి లో అనాధ వృద్ధుల ఆదరణ దినోత్సవం
- వృద్ధులు,దివ్యాంగులకు నిత్యావసర సరుకులు,బట్టల పంపిణీ
- ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్






**దంతాలపల్లి ,అక్టోబర్ 25(వార్తా ప్రభ)**ప్రార్థన చేసే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని, దంతాలపల్లి మండల కేంద్రంలోని బాలవికాస స్వచ్ఛంద సంస్థ సేవా కార్యాలయంలో శనివారం జన వికాస ఆధ్వర్యంలో అనాధ వృద్ధుల ఆదరణ దినోత్సవం సందర్భంగా అనాథ వృద్ధులకు,దివ్యాంగులకు మూడు నెలలకు సరిపడు నిత్యావసర సరు కులు,బట్టలు ,బ్యాగులు, పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ హాజరై నిత్యవసర సరుకులు,బట్టలు,బ్యాగులను 50 మంది వృద్ధులకు,12 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథ వృద్ధులు,దివ్యాంగులను చేరదియాలని అన్నారు. అనాథ వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం ఎంతో పుణ్యమని వారు అన్నారు. తల్లిదండ్రులను సరిగా చూడని ఈ రోజుల్లో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో చేరదీయడం హర్షనీయమన్నారు ఇలాంటి సేవలను బాలవికాస సంస్థ 25 సంవత్సరాల నుండి చేపట్టడం గొప్ప విషయమని కొనియాడారు.రాబోవు రోజుల్లో ఎన్నో కార్యక్రమాలు కొనసాగించేలా చూడాలని అన్నారు.జన వికాస ప్రాజెక్టు కో ర్డినేటర్ అమూల్య మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో బాల థెరిస్సా జింగ్రాస్ బాలవికాస సంస్థను స్థాపించి వారి ఆధ్వర్యంలోఆధ్వర్యంలో మహిళా ప్రోగ్రాం,రైతుల కోసం సేంద్రియ వ్యవసాయం,గ్రామాల్లో మంచినీటి ట్యాంకులు, బోర్ వెల్స్, వాటర్ ప్లాంట్ లు,శిక్షణ తరగతులు మొదలైన కార్యక్రమాలను చేపట్టి అనాథ వృద్ధులు,పిల్లలు మహిళల అభివృద్ధి వారిలో చైతన్యం కోసం కృషి చేస్తుందన్నారు. బాలవికాస వ్యవస్థాపక అధ్యక్షురాలు బాలక్క నిరంతరం అనాథ వృద్ధుల యొక్క సంక్షేమాన్ని కోరుకుంటుందని ఆమె తెలిపారు. అనాథలను అభాగ్యులను అక్కున చేర్చుకోవడానికి బాల అక్క నిరంతరం పనిచేస్తుందన్నారు. అనాథ వృద్ధులకు అనాథ పిల్లలకు సమాజంలో ఓ అమ్మ లాగా ఆలోచించే ఓ మనసున్న మనిషి బాలక్క అన్నారు. ఆమె ఎక్కడున్నా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా నిండు నూరేళ్లు జీవించాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్లు కందునూరి సుకన్య,మార్గం శోభ,గుగ్గిల స్వర్ణలత,గుగ్గిళ్ళ స్వరూప,చిలుకమారి యాకలక్ష్మి,దాతలు కిరణ్ కుమార్,గాదె అశోక్ రెడ్డి,జలగం సతీష్ గౌడ్,వీరబోయిన సుధాకర్,రాగిడి రజిత రాగిడి జ్యోతి,అల్లిరాజు,కటకం నరేందర్,ఉత్తేమ్ ఉపేందర్,కస్తూరి విజయ,చల్లమల్ల ఉపేంద్ర,వీరబోయిన సంధ్యారాణి, యాకయ్య,వీరన్న, ఇందిర,స్వప్న,అఖిలేషరెడ్డి,పద్మజ వెంకటనారాయణ రెడ్డి ,విలేజ్ లీడర్స్ వెంకటరత్నం, చాంద్వి,నాగలక్ష్మి,సోమక్క,శోభ,ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబానికి ఎమ్మెల్యే యార్లగడ్డ పరామర్శ





**గన్నవరం : అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నెక్కలపు శ్రీనివాసరావు కుటుంబాన్ని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పరామర్శించారు. శనివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే యార్లగడ్డ గన్నవరం గౌడ పేటలోని శ్రీనివాసరావు నివాసానికి చేరుకుని శ్రీనివాస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ సుమారు 8 సంవత్సరాల క్రితం తాను నియోజవర్గానికి వచ్చినప్పటినుండి శ్రీనివాస్ తో పరిచయం ఉందని గుర్తుచేసుకున్నారు. ప్రజాశక్తిలో పనిచేస్తున్నప్పటికీ ఏ పార్టీకి కొమ్ము కాయకుండా వార్తలు రాసేవారని తెలిపారు. మృతి చెందిన శ్రీనివాసరావు కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గౌడ పేటలోని స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎమ్. సురేంద్ర సోదరి ఈశ్వర విజయలక్ష్మి ఇటీవల మరణించగా సాయంత్రం శ్రీనగర్ లోని విజయలక్ష్మి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. గన్నవరం నియోజకవర్గ టిడిపి క్లస్టర్ కన్వీనర్ షేక్ కరీముల్లా సోదరి షేక్ మస్తాన్ బీ ఇటీవల మరణించగా,మస్తాన్ బీ కుటుంబ సభ్యులను యార్లగడ్డ పరామర్శించారు. తదుపరి గన్నవరం మండలం దావాజీగూడెం గ్రామానికి చేరుకున్న యార్లగడ్డ ఇటీవల మరణించిన కోనేరు కృష్ణారావు చిత్రపటానికి యార్లగడ్డ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల టీడీపీ అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, ఎంపీటీసీ పటమట రంగారావు, వైస్ ఎంపిపి కొమ్మరాజు సుధీర్, టీడీపీ నాయకులు గొంది నరేంద్ర, ఎంపీటీసీ మద్దినేని వెంకటేశ్వరావు, నాగార్జున, రంగబాబు, కొమ్మరాజు సుధీర్, పాలడుగు నాని, మన్నెం శ్రీనివాసరావు, ధర్మారావు, కారంపూడి సాంబయ్య, బస్సే నాగప్రసాద్, కొసరాజు రాము, తదితర టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతలో స్ఫూర్తి నింపనున్న సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్




**గుంటూరు,అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈనెల 31న గుంటూరులో సర్దార్ఏ150 ఐక్యత జిల్లా స్థాయి పాదయాత్ర యువతలో స్ఫూర్తి నింపనున్నదని మేరా యువ భారత్ రాష్ట్ర సంచాలకులు అంశుమాన్ దాస్ ప్రసాద్ అన్నారు.భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు,క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ గుంటూరు శనివారం మేరా యువ భారత్ కార్యాలయం లో ఈ నెల 31న గుంటూరులో నిర్వహించనున్న సర్దార్ఏ150 ఐక్యత జిల్లా స్థాయి పాదయాత్ర పై విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మైభారత్ రాష్ట్ర సంచాలకులు అంశుమాన్ దాస్ ప్రసాద్ మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని స్మరించుకోవడానికి సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ మేరా యువ భారత్ నేతృత్వంలో దేశ వ్యాప్తంగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు,విభజిత భారతాన్ని ఏకతా సూత్రంలో కట్టిన సర్దార్ పటేల్ నాయకత్వ ఆదర్శాలను "ఏక్ భారత్ %–% ఆత్మనిర్భర్ భారత్" గా యువత తమ జీవన విధానంలో అనుసరించమని ప్రేరేపించడం ఈ కార్యక్రమ లక్ష్యం అని ఆయన అన్నారు. అలాగే ఈయూనిటీ మార్చ్ కార్యక్రమంలో యువత, విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మేరా యువ భారత్ గుంటూరు జిల్లా ఉప సంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ మై భారత్ గుంటూరు మరియు జిల్లా పరిపాలన విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 31 ఉదయం 9 గంటలు జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ నుంచి ప్రారంభమై గవర్నమెంట్ ఉమెన్స్ కాలేజ్ వరకు జరగనున్నదని తెలిపారు. అలాగే అక్టోబర్ 6న, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి డాక్టర్ మాన్సుఖ్ మాండవియా, మేర యువ భారత్ పోర్టల్ ద్వారా ప్రారంభించిన సర్దార్ఏ150 యూనిటీ కాంపెయిన్లో భాగముగా సోషల్ మీడియా రీల్ పోటీ, నిబంధ రచనా పోటీ,సర్దార్ఏ150 యువ నాయకుల కార్యక్రమంలో పాల్గొని ఎంపికైన 150 మంది విజేతలుకు, జాతీయ పాదయాత్రలో పాల్గొనే అవకాశం కలుగుతుందని తెలిపారు.రాష్ట్ర ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మద్దినేని సుధాకర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎన్ ఎస్ ఎస్ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. బి జె పి జిల్లా ప్రధాన కార్యదర్శి భాజరంజీత్ రామ కృష్ణ మాట్లాడుతూ యువత ఈ చారిత్రక కార్యక్రమంలో భాగస్వాములై, ఏకతా %–% ఆత్మనిర్భర్ %–% వికసిత్ భారత్ సాధనలో తమ స్ఫూర్తిదాయక పాత్రను చాటుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ గుంటూరు జిల్లా నోడల్ ఆఫీసర్ డా.జె వి సుధీర్ కుమార్, మై భారత్ గుంటూరు అకౌంటెంట్, ప్రొగ్రమ్మె అసిస్టెంట్ వి పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలి



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థులు నూతన ఆఇష్కరణల దిశగా దృష్టి సారించాని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉప్పులపు అనిత అన్నారు.పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జు నరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎక్స్పెడేషన్ %–%2025 ప్రాజెక్ట్ ఎక్స్పో శనివారం ఆ కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఈఈఈకి సంబంధించిన పలు ప్రాజెక్టలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అనిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ఈ విధమైన ప్రాజెక్ట్ల ద్వారా విద్యార్థులకు వాస్తవిక పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు తద్వారా అభివృద్ధిని సాధించేందుకు అవకాశముంటుందని వివరించారు. విద్యార్థులు తమ ప్రతిభను ఆవిష్కరించేందుకు ఈ విధమైన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల కార్యదర్శి చిట్టా అమర్సుధీర్ మాట్లాడుతూ విద్యార్థులు తమతమ రంగాల్లో చోటు చేసుకున్న ప్రగతిపై పట్టు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి కాజా రాఘవయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శరవణకుమార్, విభాగాధిపతి ఎన్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి వ్యక్తిత్వ హక్కులకు ఇంటరిమ్ ఇంజంక్షన్ను మంజూరు చేసిన కోర్ట్



**హైదరాబాద్, అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి 26 సెప్టెంబర్ 2025 తేదీ నాటి I.A. No.6275 of 2025 in O.S. No.441 of 2025లో జారీ చేసిన ఉత్తర్వుల ద్వారా, ప్రముఖ నటుడు కొణిదెల చిరంజీవి కి అనుకూలంగా అడ్–ఇంటరిమ్ ఇంజంక్షన్ (మధ్యంతర ఉత్తర్వులు) మంజూరు చేసింది. ఈ ఉత్తర్వు ప్రకారం పిటిషన్లో పేరు పొందిన పలువురితోపాటు ఎవరైనా వ్యక్తి/ఏ సంస్థైనా, చిరంజీవి వ్యక్తిత్వ, ప్రచార హక్కులను ఉల్లంఘించే విధంగా ఆయన పేరు, ఫొటోలు, వాయిస్ తదితర గుర్తించదగిన లక్షణాలను అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగించడం నిషేధించబడింది.నలభై ఏళ్లకు పైగా చలనచిత్ర రంగంలో విశిష్ట సేవలందించి పద్మభూషణ్, పద్మవిభూషణ్ వంటి గౌరవాలందుకున్న చిరంజీవి , తన పేరు/చిత్రం/ప్రసిద్ధ సినీ శీర్షికలను అనుమతి లేకుండా వాడుకోవడం, ఆన్లైన్ ప్లాట్ఫార్మ్లు మొదలైన వేదికలపై వినియోగించడం, అలాగే కృత్రిమ మేధస్సు (%ూ×%) ద్వారా రూపాంతరం చేసిన (మార్ఫ్ చేసిన) చిత్రాలు, వీడియోలను ప్రచారం చేయడం ఆపేందుకు కోర్టు జోక్యం కోరారు.భారతీయ చలనచిత్ర రంగంలో అగ్ర హీరోగా, ఉన్నత వ్యక్తిత్వంగా చిరంజీవి గారి స్థానాన్ని గుర్తిస్తూ, పేరుపెట్టి, చిత్రాలు తీసుకొని, వీడియో–మీమ్స్ చేసి, అనుమతి లేని విక్రయాలు మొదలైన చర్యల ద్వారా ప్రతివాదులు చేసిన ఉల్లంఘనలు ఆయన ఖ్యాతి, గౌరవానికి నష్టం కలిగిస్తున్నాయని ప్రస్తావించింది. ముఖ్యంగా డిజిటల్, ఏఐ వేదికల ద్వారా జరిగే వాణిజ్యపు దోపిడి, తప్పుడు ప్రతిరూపణ వల్ల అపరిమిత నష్టం సంభవించే ప్రమాదాన్ని కోర్టు గమనించింది.ఈ నిషేధాజ్ఞ ప్రకారం ప్రతివాదులు 1 నుంచి 33 వరకు మరియు ప్రతివాది 36 (జాన్ డో)ఎవరు అయినా సరేచిరంజీవి పేరు, స్టేజ్ టైటిల్స్ , స్వరము, చిత్రం లేదా ఆయనకు మాత్రమే ప్రత్యేకమైన ఇతర వ్యక్తిత్వ లక్షణాలను ఏ రూపంలోనైనా, ఏ మాధ్యమంలోనైనా, వ్యక్తిగత లేదా వాణిజ్య లాభం కోసం నేరుగా గానీ పరోక్షంగా గానీ ఉపయోగించటం నుంచి వెంటనే నిరోధించబడుతున్నారు. అన్ని ప్రతివాదులకు తక్షణమే నోటీసులు జారీ చేయాలని కోర్టు ఆదేశించగా తదుపరి విచారణను 27 అక్టోబర్ 2025కు నిలిపివేసింది.వ్యక్తిత్వ/ప్రచార హక్కుల ఉల్లంఘనలు గాని పరువు నష్టం చర్యలుగాని జరిగితే, సంబంధిత పౌర, ఫౌజ్దారీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి. టెలివిజన్ ఛానళ్లు, డిజిటల్ ప్లాట్ఫార్ములు, మీడియా సంస్థలు తదితర అన్నిరకాల వ్యక్తులు/సంస్థలు, టిఆర్పిఎఫ్ పెంచడం, వీక్షణలను/లాభాలను పొందడం వంటి ఉద్దేశ్యాలతో, చిరంజీవి పేరు, చిత్రం, స్వరము, లైక్నెస్ లేదా ఇతర వ్యక్తిత్వ లక్షణాలను అనుమతి లేకుండా ఉపయోగించడం, తప్పుగా ప్రతిబింబించడం లేదా వక్రీకరించడం చేస్తే, చట్టం అనుమతించే కఠినమైన పరిహారాలు అమలు చేయబడతాయని ఈ ఉత్తర్వు స్పష్టంగా హెచ్చరిస్తుంది.

# మనుషులంతా ఒక్కటేనా... కాదు మందపాడు గ్రామంలో





పంది పిచ్చయ్య పెదనాన్న వంటి తపశ్శక్తి కలిగిన కల్మషం లేని మనుషులు ఎదురైతే వారి పాదాలకు ఎలాంటి సంకోచం లేకుండా నమస్కరిస్తాను.. నిత్యం నారాయణ, నారాయణ అని జపించే నారదుడు ఒకనాడు శ్రీ మహా విష్ణువు ఒక రైతు కు మోక్షం ఇచ్చినప్పుడు ప్రశ్నించారు. ఆ రైతు ఉదయం ఒకసారి సాయంత్రం ఒకసారి మాత్రమే నిన్ను తలుచుకుంటారు... నేను నిత్యం నిన్నే స్మరిస్తూ ఉంటాను నాకు రాని మోక్షం ఆ రైతుకు ఎందుకు వచ్చింది అని నిలవేసాడు. దానికి శ్రీ మహా విష్ణువు నవ్వాడు. ఆ రైతు హలం భుజాన వేసుకొని నారాయణ అని స్మరించి తన పనిలో నిమగ్నమవుతాడు... ఎలాంటి మరో ఆలోచన లేకుండా ప్రజల కోసం ఆహారం పండించి సస్యాలతో పశువులను సాకి.. తిరిగి ఇంటిదగ్గర నాగలి దింపుతూ నారాయణ అంటాడు. అతడి ఏకాగ్రత అంతా పనిమీదే ఉంటుంది. ఆ పని నా నామంతో ప్రారంభించి తిరిగి నా నామంతో ముగించి తనకేం కావాలో కూడ అడగకుండా తన కర్తవ్యాన్ని జీవితమంతా నిరాపేక్షగా పూర్తి చేసుకుని ప్రాణం విడిచాడు అందుకే మోక్షం లభించింది అని చెప్పాడు. ఆపై నారదునికి ఒక పరీక్ష పెట్టాడు. నెత్తిమీద దీపం పెట్టుకుని..మూకుడులో నూనె చుక్క కింద పడకుండా ఏకాగ్రతతో నారాయణ నామం వదలకుండా జపిస్తూ ముల్లోకాలను చుట్టి రమ్మని పంపించాడు. మూకుడులో నూనె చుక్క ఒలక కుండా సరిచూసుకునే పనిలో నారదుడు నారాయణ నామం మరిచిపోయి ముల్లోకాలను అతి కష్టమ్మీద తిరిగి వచ్చి "లి చూశావా! ఒక్క చుక్క పడనీయలేదు అని అన్నాడు. చుక్క సంగతి సరే ఒక్కసారైనా నారాయణ గుర్తు రాలేదే? మూకుడు సర్దుకోవడమే సరిపోయింది కానీ...అని విష్ణు మూర్తి నవ్వాడు. చూశావా ఏపని చేసినా..తిన్నా, నారాయణ అని ఒకసారైనా స్మరించే ఆ రైతు అంకిత భావం భక్తి..ఎంత శక్తివంతమైనవో... అన్నాడు.. నారదుడు సిగ్గుపడి నిజమే స్వామి...మన పనులు చేసుకుంటూ దైవాన్ని స్మరించడం అంత సులభం కాదని బాగా పాఠం నేర్పారు...ఒప్పుకుంటాను ఆ రైతే ఘనుడు... అన్నాడు నారదుడు. మా పంది పిచ్చయ్య పెదనాన్న కూడా ఆ రైతు లాంటి వాడే. కల్మషం లేని మంచి మనిషి. పొలం, గేదెలు అంటే పాడి పంట తప్ప ఇతర విషయాలు అంతగా ఆసక్తి చూపని వినయమూర్తి. పెద్దలు నేర్పిన మంచినే పాటించాడు. మనుషులందరినీ ప్రేమించాడు. మా మందపాడు గ్రామంలో తన పని మక్కువతో వినయంతో చేసుకు వెళ్ళే ఆదర్శమూర్తుల్లో ఒకరు. మా మందపాడు ఊరిలో ఇలాంటి సైలెంట్ ఆణిముత్యాలు ఎన్నో ఉన్నాయి. పంది పిచ్చయ్య పెదనాన్న అక్టోబర్ 14 న కన్నుమూశారు. రేపు అంటే 26 న మహా కార్యక్రమం. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి.

**డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది),గుడివాడ**

# ప్రయాణికులు భద్రతే లక్ష్యం

***ట్రాఫిక్ ఆర్ఎస్ఐ బి లక్ష్మణ్ రావు***

***ఇబ్రహీంపట్నం హైదరాబాద్ బస్ స్టాప్ వద్ద లైటింగ్ ఏర్పాటుతో ప్రయాణికుల హర్షం***



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రయాణికుల భద్రతనే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ ఆర్ఎస్ఐ బి లక్ష్మణ్ రావు తెలిపారు.శనివారం ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ హైదరాబాద్ బస్టాప్ వద్ద సీఐ చంద్రశేఖర్ సూచనలతో లైటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా లక్ష్మణ్ మాట్లా డుతూ నేషనల్ హైవే పైన అత్యధికంగా రద్దీగా ఉండే హైదరా బాద్ బస్ స్టాప్ ప్రాంతం సాయంత్రం చీకటిగా ఉండటంతో మహిళలు, స్కూల్ మరియు కాలేజ్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, ఆ సమస్యను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేశామని తెలిపారు. ఇటీవలి కాలంలో ఆర్టీసీ బస్సులు ఎక్కే వారి సంఖ్య భారీగా పెరగడంతో, చీకటిలో బస్సులు ఎక్కే క్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని భావించి, ఈ సమస్యను గమనించిన సిఐ చంద్రశేఖర్ ఆదేశాలతో హనుమాన్ హార్డ్వేర్ అండ్ ఎలక్ట్రికల్స్ కొండపల్లి వారి సహకారంతో లైట్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎప్పుడు చీకటిగా ఉండే బస్టాప్ వెలుగులు చిమ్మటంతో ప్రయాణికులు హర్ష వ్యక్తం చేశారు.

# మున్సిపల్ కో-ఆప్షన్ కు నోటిఫికేషన్ జారీ

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎలక్షన్ అథారిటీ మరియు కమీషనర్ మరియు ప్రభుత్వ ఉత్తర్వులు జీవో ప్రకారం మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టం – 1965 నందలి సెక్షన్ – 5 సబ్ సెక్షన్ 2 క్లాజ్ (6) ననుసరించి ప్రతి పురపాలక సంఘము నందు మైనారిటీ కోవ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బుద్ధిస్టులు, పార్సిలు) కు చెందిన ఇద్దరు వ్యక్తులను (ఇద్దరిలో ఒకరు మహిళ ను) కో–ఆప్షన్ మెంబర్ గా కలిగి ఉండవచ్చు. కొండపల్లి పురపాలక సంఘ కౌన్సిల్ నకు మైనారిటీ కోవ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బుద్ధిస్టులు, పార్సీలు) కు చెందిన ఇద్దరు వ్యక్తులను (ఇద్దరిలో ఒకరు మహిళ ను) కో– ఆప్షన్ మెంబర్ గా నియమించుట కు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తు జారీ చేశారు కొండపల్లి మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన.ఈనెల ఉదయం 10.00 గంటల నుండి నవంబర్ సాయంత్రం 5.00 గంటల లోపు కమీషనర్, కొండపల్లి పురపాలక సంఘం వారికి దరఖాస్తు చేసుకొనవచ్చునని దరఖాస్తు ఫారములు, అర్హత మరియు ఇతర పూర్తి వివరములు కార్యాలయలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. దరఖాస్తులు పరిశీలించిన అనంతరం నవంబర్ 13 నకో–ఆప్షన్ సభ్యుల నియామకం చేస్తామని తెలిపారు

# పిఎంఏవై పథకంలో గ్రామీణ లబ్దిదారుల యూనిట్ విలువ పెంచాలి

● ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే పంతం నానాజీ వినతి ● సమస్యను సీఎం దృష్టికి తీసుకువెళ్తానన్న డిసిఎం



**కాకినాడ రూరల్,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) పరిధిలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం (పి.ఎం.ఏ.వై.)లో భాగంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన లబ్దిదారుల యూనిట్ విలువను రూ. 2 లక్షల 50 వేలకు లక్షలకు పెంచాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు కాకినాడ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పంతం నానాజీ వినతి పత్రం అందించారు. కాకినాడ అర్బన్, రూరల్ నియోజకవర్గాల ప్రజలకు ఒకే లే అవుట్ లో గృహాలు కేటాయించినప్పటికీ యూనిట్ విలువలో వ్యత్యాసం ఉందనీ, గ్రామీణ ప్రాంత లబ్దిదారులకు రూ. 1.59 లక్షలు మాత్రమే ఇస్తున్నారని, అర్బన్ పరిధికి చెందిన లబ్దిదారులకు రూ. 2.5 లక్షలు వస్తోందని, ఈ వ్యత్యాసాన్ని సవరించాలని కోరారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. కాకినాడ గ్రామీణ నియోజకవర్గం పరిధిలో ఉన్న పంచాయతీల్లో కొత్త రోడ్లు, డ్రెయిన్లు నిర్మాణాలు , గుంతలుపడిన రోడ్లకు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ పంతం నానాజీ మరో వినతిపత్రం సమర్పించారు. దీనిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారు.

# పోలంపల్లి డ్యాం పునర్నిర్మాణం చేయాలి ....సిపీఎం

**పెనుగంచిప్రోలు,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** పోలంపల్లి డ్యామును పునర్నిర్మాణంచేసి పెనుగంచిప్రోలు,వత్సవాయి మండలాల్లోని వేలాది ఎకరాలకు నిరందిచాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ సి హెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు .శనివారం సిపిఎం పెనుగంచిప్రోలు మండల సమన్వయ కమిటీ సమావేశం దారా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ పోలంపల్లి లో ఉన్న డ్యాం దెబ్బతిన్నదని దానికి ప్రభుత్వం వెంటనే స్పందించి డ్యాం పునర్నిర్మాణం చేయడానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇటీవల కాలంలో వచ్చిన వరదలు సందర్భంగా మైసమ్మ గుడి వద్ద గండి పడటంతో రైతుల పంటలు వేయలేక నష్టపోయారని అన్నారు. ప్రభుత్వం స్పందించి మైసమ్మ గండిని కూడా పూడ్పించాలనికోరారు. అనిగండ్లపాడు గ్రామంలో దళితవాడలో ఉన్న పిల్ల కాలువ ను బాగు చేయాలని, కాలువపై చప్టాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో అమెరికా విధించిన పన్ను లను తగ్గించాలని డిమాండ్ చేశారు. పాలు



పెరుగు తో సహా అన్ని రకాల ఉత్పత్తులపై జిఎస్టి పూర్తిస్థాయిలో తగ్గించాలని కోరారు. నవంబర్ ఏడో తారీఖున సిపిఎమ్ పార్టీ కార్యకర్తలు విజయవాడలో జరిగే రెడ్ వాలంటీర్ల కవాతులో పాల్గొని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు ఎరబోల రామారావు, సువార్తమ్మ,సిపిఎం మండల కార్యదర్శి వి గురవయ్య ,గిరి తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా నాగుల చవితి వేడుకలు...





**పెనుగంచిప్రోలు,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలంలో నాగుల చవితి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా భక్తులు పుట్టలో పాలు పోసి నాగమయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెనుగంచిప్రోలు గ్రామంలోని వేమవరం వెళ్లే దారిలో ఉన్న బొల్లం కోటేశ్వరరావు దొడ్డిలో వెలిసిన శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్య స్వామి వారికి పురోహితులు శివరాంభట్ల వేణు ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి పొట్టలో పాలు పోసి తమ పిల్లలకు చెవులు కుట్టించారు. కాగా ఈ దేవాలయాన్ని గ్రామానికి చెందిన భక్తుడు సూరంపల్లి సుబ్బారావు 30 వేల రూపాయల సొంత డబ్బులతో పుట్టపై రేకుల షెడ్డు వేయించి ఆధునికరించారు. వీరికి పలువురు నాగమయ్య భక్తులు అభినందనలు తెలిపారు.

# జర్మనీ నుండి తిరిగి వచ్చిన పొన్నం బాలాజీ కి స్వాగతం పలికిన రాంబాబు...



**పెనుగంచిప్రోలు,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల లోని గుమ్మడిదూరు గ్రామ టీ డి పి పార్టీ మాజీ అధ్యక్షులు పోలంపల్లి డ్యాం చైర్మన్ గౌరవనీయులు పొన్నం బాలాజీ జర్మనీ వెళ్లి తన వ్యక్తిగత పర్యటన ముగించుకొని ఇండియాలో హైదరాబాద్ ఏ యి ర్పోర్టు లోఅడుగుపెట్టినారు వారికి సుస్వాగతం పలికిన సన్మానం చేసిన గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు రాంబాబు

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు..

-8 మంది జూదరుల అరెస్ట్.. రు. 2,900/- లు స్వాధీనం..



**గుడివాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా ఎస్.పి. వి. విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు, గుడివాడ డి.ఎస్.పి. వి. ధీరజ్ వినీల్ పర్యవేక్షణలో, గుడివాడ వన్ టౌన్ సీ.ఐ కొండపల్లి శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధనియాలపేట పాత కాలనీలో అక్రమ జూద కార్యకలాపాలపై దాడి (రైడ్) నిర్వహించారు. శుక్రవారం రాబడిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా సీఐ సిబ్బందితో కలిసి దాడి చేసి జూదం ఆడుతున్న 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి సుమారుగా 2,900/- నగదు మరియు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జూదం లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి కార్యకలాపాల నుండి దూరంగా ఉండాలని, చట్టాన్ని గౌరవించాలని విజ్ఞప్తి చేశారు.

# పాముకాటుతో టిడిపి నేత బొబ్బా సీతారామయ్య మృతి..



**పెనుగాంచిప్రోలు,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** గన్నవరం మండలం, గొల్లనపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు బొబ్బ సీతారామయ్య శనివారం ఉదయం 6 గంటల సమయం లో పంట పొలాన్ని పరిశీలించడానికి వెళ్ళగా పాముకాటు వేయడంతో విషయం తెలుసుకొన్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హుటాహుటిన పిన్ననేని సిద్ధార్థ హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ మరణించారు. సీతారామయ్య కు (82) సంవత్సరాలు ఆయనకు భార్య ఒక కుమారుడు ఒక కుమార్తె గలరు. విషయం తెలుసుకొన్న గన్నవరం పోలీసు వారు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.


# తుఫాను పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

-తహసిల్దార్ కుసుమకుమారి



**తోట్లవల్లూరు, అక్టోబరు 25 (వార్తాప్రభ) :** తుపాను పట్ల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని తోట్లవల్లూరు తహసిల్దార్ కుసుమకుమారి సూచించారు. ఈనెల 26, 29 తేదీల మధ్య తుఫాను మచిలీపట్నం మరియు అమలాపురం పట్టణాల వద్ద తీరాన్ని తాకనున్న దృష్ట్యా తీసుకొనవలసిన ముందు జాగ్రత్తలపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమె శనివారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలలోని పాతబడిపోయిన ఇల్లు, కట్టడాలలో, గుడిసెలలో నివసించే ప్రజలను తరలించడానికి అవసరమైన ప్రభుత్వ భవనాలు గుర్తించాలని ఆమె సూచించారు. PWS ట్యాంకులను క్లోరినేషన్ చేయించాలని, లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో తుఫానుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రవికాంత్, పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ సాయి ప్రసన్న, ఈఓ పీ ఆర్డీ వెంకటేశ్వరమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్బారావు,అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలలో పిఠాపురం యువకుడు






**పిఠాపురం, అక్టోబరు 25 (వార్తాప్రభ) :** డబ్ల్యూఎన్బిఎఫ్ ( వరల్డ్ న్యాచురల్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ ) ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలలో పిఠాపురం పట్టణానికి చెందిన యువకుడు కేతినీడి సురేష్ కుమార్ కాంస్య పతకం గెలుపొందాడు. శనివారం ముంబై మహా నగరంలోని యశ్వంతరావు చావన్ సెంటర్ లో నిర్వహించిన జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలలో పురుషుల ఓపెన్ ఫిజిక్ కేటగిరీలో సురేష్ కుమార్ మూడవ స్థానంలో నిలిచి, జాతీయస్థాయిలో గుర్తింపు పొందాడు. దేశవ్యాప్తంగా బాడీ బిల్డింగ్ క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో పిఠాపురం యువకుడు గుర్తింపు పొందడంపై పలువురు అభినందనలు తెలిపారు.

# ఘనంగా నాగుల చవితి పర్వదిన వేడుకలు

-భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు.. ఈవో గోపాలరావు





**గుడివాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** పట్టణంలోని పలు దేవాలయాల్లో నాగుల చవితి పర్వదిన వేడుకలు వైభవంగా జరిగాయి. పుట్టలో పాలు పోస్తూ భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. గుడివాడ తాలూకా కార్యాలయం వద్ద గల శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా పోటెత్తారు. తెల్లవారుజాము నుండి క్యూ లైన్లలో నిల్చున్న భక్తులు స్వామివారిని దర్శించుకుని పుట్టలో పాలుపోస్తూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి సౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు దేవస్థాన కమిటీ పెద్దలు తెలిపారు. శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉప ఆలయపైన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో పుట్టలో పాలు పోస్తూ మొక్కులు చెల్లించుకున్న భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. నాగుల చవితి వేడుకల్లో వేలాదిగా పాల్గొన్న భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఈవో కందుల గోపాలరావు తెలిపారు.

# జనసేన ఇంచార్జి బూరగడ్డ ఆధ్వర్యంలో నియోజకవర్గ సాయి సమావేశం..





**గుడివాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** శనివారం ఉదయం జనసేన పార్టీ, గుడివాడ నియోజకవర్గం కార్యాలయం లో గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో టౌన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పలు కీలక అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, పడాల పూర్ణ, గుండు వెంకట్రావు, ఉమ్మడిశెట్టి భాను, జనపాల కిరణ్, పరుచూరి రాజేష్, దుర్గా రావు, షేక్ మీరా షరీఫ్, నిల్లా సాయి కృష్ణ, రమణ మరియు వీరమహిళలు కళ్యాణి, దుర్గా, శిరీష, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్ ఆర్ ఎఫ్ సేల్స్ అండ్ సర్వీస్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో.. :** శనివారం ఉదయం ఏలూరు రోడ్ లోని నాగవరప్పాడు నందు ఎమ్ ఆర్ ఎఫ్ సేల్స్ అండ్ సర్వీస్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏపీ స్టేట్ వేర్ హౌస్ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు జగన్మోహనరావు మరియు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆహ్వాన పత్రికలను కూటమి నాయకులకు అందజేసిన

-దేవస్థానం చైర్మన్లు, ఈ.ఓ. మరియు ట్రస్టీలు..



**గుడివాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** గుడులవాడగా ప్రసిద్ధి చెందిన గుడివాడ పట్టణం నందు పాటిమీద, జగన్నాధపురం లో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు నవంబరు 2 నుండి 5 వరకు నిర్వహించబడు వార్షిక పవిత్రోత్సవాల మహోత్సవ ఆహ్వాన పత్రికను మరియు బంటుమిల్లి రోడ్ లో వేంచేసిన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం మరియు గౌరీ శంకర్ పురంలో వేంచేసిన శ్రీ గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థానంల యందు కార్తీక మాస దీక్ష అభిషేక పూజా కార్యక్రమంలో తెలియజేయు ఆహ్వాన పత్రికలను ప్రజా వేదిక నందు ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు చేకూరు జగన్మోహన్ రావు, గుడివాడ జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ లకు మరియు కూటమి నేతలకు ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు మరియు వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన చైర్మన్ లింగం శివరామ ప్రసాద్, శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ పట్టపు చిన్న మరియు గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థానం చైర్మన్ నెరుసు సుభాష్ చంద్రబోస్, ధర్మకర్తల మండలి సభ్యులు సదర ఆహ్వాన పత్రికలను అందజేసి ప్రత్యేకంగా ఆహ్వానించి ఉన్నారు.

# 26న ఎన్టీఆర్ స్టేడియంలో ఉచిత మెగా వైద్య శిబిరం

● గుడివాడ వాకర్స్ అసోసియేషన్ వారి సహకారంతో..

**గుడివాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆస్టర్ రమేష్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టరు పోతినేని రమేష్‌బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల 29వ తేదీ ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో హార్ట్, బ్రెయిన్ స్ట్రోక్‌లపై రమేష్ ఆసుపత్రి ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ఈనె 26వ తేదీన ఉదయం 7గం॥ల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు గుడివాడ వాకర్స్ అసోసియేషన్ సహకారంతో వాక్‌థాన్, సీపీఆర్ శిక్షణ, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. పై కార్యక్రమాలకు ముఖ్య అతిథిలుగా ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ కిలారపు రంగప్రసాద్ మరియు ఐఎంఏ గుడివాడ అధ్యక్షులు మాగంటి శ్రీనివాసు లు పాల్గొనున్నారు. ఈ సందర్భంగా గుడివాడ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ వైద్యశిబిరాన్ని గుడివాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా ఈ ఉచిత శిబిరమునకు వచ్చువారు తమ పాత వైద్య పరీక్షల రిపోర్టులు తీసుకు రావలెనని సూచించారు. ఇతర వివరములకు 8297 000 477, 8499 094 999 లను సంప్రదించాలనీ పేర్కొన్నారు.

# ఆధునిక సాహిత్యం -వ్యక్తిత్వ అంశాలు పై అవగాహన..



**గుడివాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** తెలుగు విభాగం అధ్వర్యంలో స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో అక్టోబర్ 25 వ తేదిన 'అతిధి ఉపన్యాసం' జరిగింది. ఈ కార్యక్రమంలో అతిధిగా డా. జి.వి.రమణ (గా.జప్త.ఎ.ఏ.వీ డిగ్రీ కాలేజీ, గణపవరం) పాల్గొని "ఆధునిక సాహిత్యం -వ్యక్తిత్వ అంశాలు" అనే అంశం మీద విద్యార్థులకు నైతిక విషయాలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్.కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బిఎస్.ఎస్.పద్మజ, తెలుగు విభాగాధిపతి డాక్టర్ డి.ఎస్.ప్రత్యూష, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కళలను,కళాకారులను ప్రోత్సహించాలి



**పోడూరు,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** కళలు సమాజాన్ని మేల్కొలుపుతూ, సమాజ శ్రేయస్సుకు తోడ్పాటునందిస్తూ, మానవులకు మానసిక ఉల్లాసంని ఇచ్చుటలో ప్రముఖ పాత్ర వహిస్తాయి అని హెచ్.యం కొల్లాబత్తుల సూర్య కుమార్ అన్నారు. అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్భంగా చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం పాఠశాల విద్యార్థినులు నృత్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సూర్య కుమార్ మాట్లాడుతూ రాజుల కాలంలో ఆదరించబడి, నేటికాలంలో నిరాదరణకు గురౌతున్న ప్రాచీన కళలను కాపాడుకోవలసినబాధ్యత అందరిపైనా ఉన్నదని, కళాకారులను తగిన రీతుల్లో ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మట్టా నాగరాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

-మున్సిపల్ కమిషనర్ మనోహర్



**గుడివాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** భారీ వర్షాల దృష్ట్యా గుడివాడ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. మున్సిపల్ అధికారులను అప్రమత్తంగా ఉండవలసిందిగా, ఏవైనా ఇబ్బందులు తలెత్తినచో తక్షణ సహాయ చర్యలు తీసుకొనుటకు ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండవలసిందిగా మున్సిపల్ అధికారుల ను ఆదేశించడం జరిగినది. కావున గుడివాడ పురపాలక సంఘం నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి, తక్షణమే చర్యలు తీసుకునే విధం గా సిబ్బందికి విధులు కేటాయించడం జరిగినది. శానిటరీ ఇన్స్పెక్టర్లు ,ఇంజనీర్లు అండ్ సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ వాటర్ స్టాగ్నేషన్ జరిగిన ఏరియాల్లో వర్కర్ల చేత / మోటార్లతో నీటిని తొలగించడం, డ్రైన్లు ఫ్రీ ఫ్లోటింగ్ అయ్యేటట్లు చర్యలు తీసుకోవడం, కల్వర్ట్స్ క్లీన్ చేయించడం వంటి తగు చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. మున్సిపల్ కమీషనర్ వార్డులలో ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేసి సిబ్బందికి తగు సూచనలు అండ్ ఆదేశాలు జారీ చేశారు.

# హైకోర్టు బెంచ్ కర్నూలు లో, సుప్రీంకోర్టు బెంచ్ దక్షిణ భారతదేశంలోనూ ఏర్పాటు చేయాలి

## -ఆంధ్ర రాష్ట్ర న్యాయవాదుల బార్ ఫెడరేషన్ డిమాండ్







**విజయవాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** ది కృష్ణాజిల్లా బార్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఫెడరేషన్ కార్యదర్శి మరియు మచిలీపట్నం బార్ అధ్యక్షులు అయిన దివి పోతు రాజు నిర్వహణలో ఆంధ్ర రాష్ట్ర జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శిలు మరియు ఇతర బార్ అధ్యక్షుల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం న్యాయవాదుల మృతికి రిఫరెన్స్ ను సాయంత్రం 4:15 నిమిషాలకు నిర్వహించడం కుదరదని మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూనియర్ న్యాయవాదులకు న్యాయమిత్ర స్టైఫండ్ మరియు న్యాయవాదుల మృతికి గవర్నమెంట్ వారు ఇచ్చే మ్యాచింగ్ ఫండ్ నీ కూడా వెంటనే గ్రాంట్ చేయాలని దీనిపై తగు కార్యాచరణ జరపాలని తీర్మానం చేయడం జరిగినది. ఈ సర్వసభ్య సమావేశంలో బెజవాడ బార్ అధ్యక్షులు మరియు కృష్ణాజిల్లా బార్ ఫెడరేషన్ అధ్యక్షులు అయిన ఎ కె బాష ని ఆంధ్ర రాష్ట్ర న్యాయవాదుల బార్ ఫెడరేషన్ కి కన్వీనర్ గాను, గుంటూరు బార్ అధ్యక్షులు అయిన శివ సూర్యనారాయణ ని జనరల్ సెక్రెటరీ గాను, నెల్లూరు బార్ అధ్యక్షులు అయిన అయ్యప్ప రెడ్డి ని, కర్నూలు బార్ అధ్యక్షులు శ్రీ పి హరినాద్ చౌదరి మరియు విశాఖపట్నం బార్ అధ్యక్షులు అయిన శ్రీ ఎం కె శ్రీనివాస్ లను కో కన్వీనర్లు గాను మరియు ఏలూరు బార్ అధ్యక్షులు అయిన శ్రీ సీతారామారావు, ఒంగోలు బార్ అధ్యక్షులు అయిన బి భాస్కర రావు లను జాయింట్ సెక్రెటరీ ల గాను మరియు ఆంధ్ర రాష్ట్ర బార్ ఫెడరన్ మానవ హక్కుల కమిటీ కి చైర్మన్ గా పిచ్చుక శ్రీనివాసరావు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగినది. ఈ సమావేశమునకు ఏపీ హైకోర్టు బార్ అధ్యక్షులు చిదంబరం మరియు ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజయ్ కుమార్ మరియు ఇతర సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో హైకోర్టు వారు న్యాయ వాదుల స్మృతాంజలి సమయాన్ని ఉదయం 10.30 గంటలకు జరిగే రిఫరెన్స్ కార్యక్రమాన్ని సాయంత్రం 4.15 నిమిషాలకు మార్చటం అనాలోచిత చర్యను వ్యతిరేకిస్తూ యధావిధిగా ఉదయం 10:30 కి జరపాలని మరియు కర్నూలులో హైకోర్టు బెంచ్ త్వరగతిన ఏర్పాటు చేయాలని ముక్తకంఠంతో సర్వ సభ్యులు తీర్మానం చేయటం జరిగినది. ఇదే సమావేశంలో సుప్రీంకోర్టు బెంచ్ కూడా దక్షిణ భారతదేశంలో ఏర్పాటు చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన ఆంధ్ర రాష్ట్ర న్యాయవాదుల బార్ ఫెడరేషన్ కన్వీనర్ ఎ కె బాష ని మరియు జనరల్ సెక్రెటరీ శివ సూర్యనారాయణ ని బెజవాడ బార్ సభ్యులు సత్కరించినారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ వారికి ఇంత గౌరవం కల్పించిన బెజవాడ బార్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ రాష్ట్ర న్యాయవాదుల సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి చేస్తామని ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.

# మెడికల్ కాలేజీల నిజం- జగన్మోహన్ రెడ్డి సోది

## -టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్..



**అమరావతి,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** పీపీపీ అంటే పదవ తరగతి ప్రశ్నపత్రాలు దొంగతనం చేసిన దొంగకు అర్థం కావడంలేదేమో కానీ, ప్రజలకు అర్థం అయిందని. పీపీపీ ప్రజా ప్రయోజనం కోసం తీసుకువస్తున్న విధానం ప్రజలు ప్రయోజనం కలుగుతుంటే జగన్కు ఎందుకింత బాధ అని పీపీపీ ఆసుపత్రులలో ఆధునిక వైద్య పరికరాలతో మెరుగైన వైద్యం పేదలకు దక్కుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్ తెలిపారు అమరావతిలో శనివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ పీపీపీ విధానం వల్ల రాష్ట్ర విద్యార్థులకు అదనంగా 220 మెడికల్ సీట్లు వస్తుంటే ఎందుకు వైసీపీ ముఠా జీర్ణించుకోలేకపోతోందని కూటమి ప్రభుత్వం 2 ఏళ్లలో 10 కాలేజీలు పూర్తి చేస్తుంటే.5 ఏళ్లు పాలించిన జగన్ రెడ్డి ఎందుకు పూర్తి చేయలేదని, ప్రభుత్వ కాలేజీల్లో 50 శాతం సీట్లు ప్రైవేటుకు ఇచ్చిందని నువ్వే కదా జగన్ అని ఆయన ప్రశ్నించారు ఇప్పుడు పీపీపీపై జగన్ మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని, నా ఎస్టీ, నా బీసీ అని నిత్యం నటించే నీకు పేద విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులోకి రావడం ఇష్టం లేదు అందుకే రూ.10 వేల ఫీజు నుంచి రూ.15 లక్షలకు పెంచావని ఆయన విమర్శించారు మెడికల్ కాలేజీల నిర్మాణానికి రూ.8,400 కోట్లు అవసరం ఉన్నా. నువ్వు ఎందుకు కేవలం రూ.1,550 కోట్లు మాత్రమే ఖర్చు చేశావని ఆయన జగన్ ప్ ఫైర్ అయ్యారు కేంద్ర నిధులేగా.. అయితే నీ పాలనలో ఏం అభివృద్ధి జరిగిందని జగన్ ? అభివృద్ధి కోసం పీపీపీ విధానం తప్పు కాదని స్వయంగా హైకోర్టు మొట్టికాయలు వేసిన ఇంకా సిగ్గు లేకుండా కోటి సంతకాల సేకరణ అని కుట్రలు చేస్తున్నావు, నువ్వు ఐదేళ్లలో చేయలేని పనిని తామ కూటమి ప్రభుత్వం 2 ఏళ్లలో చెయ్యాలని పూనుకుంటే నీకు ఎందుకు కడుపు మంట జగన్ రెడ్డి అని ఆయన విమర్శించారు లిరైతుల సంక్షేమంపై నిజం లిజగన్ రెడ్డి సోది.... జగన్ హయాంలో అన్యాయమైన రైతన్నకు కూటమి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుంటే నిత్యం విష ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నావని, నిజానికి దేశం మొత్తం యూరియా కొరత ఉన్న మన రాష్ట్రములో మాత్రం ఎక్కడా రైతులను ఇబ్బంది పెట్టకుండా యూరియా అందించామన్నారు అయినా నీ నీచ బుద్ధితో యూరియా దొరకటం లేదని రైతులను భయభ్రాంతులకు గురి చేసి పై శాచికానందం పొందార పొందావని విమర్శించారుచ నీ దిక్కుమాలిన పాలనతో మార్క్ ఫెడ్ ద్వారా 78 శాతం ఎక్కువ ఎరువులను ప్రభుత్వం రైతులు అందించామని అంతేకాక 85 శాతం ఎక్కువ డిఏపి ను రికార్డ్ స్థాయిలో రైతులుకి అందించామని ఆయన తెలిపారు జగన్ పాదంలో కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే రెండో స్థానంలో ఉందని రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానంలో నిలపెట్టినట్లు ఆయన విమర్శించారు ఇప్పుడు రైతులు మీద జగన్ దొంగ ప్రేమను నటిస్తున్నాడని ఆయనే విమర్శించారు కూటమి ప్రభుత్వం 2024 25లో మొత్తం 55.79 టన్నుల ధాన్యం రూపాయలు 12 857.59 కోట్ల విలువతో సుమారు 7.68 లక్షల మంది రైతుల నుండి కొనుగోలు చేశామని ఆయన తెలిపారు 1674 కోట్ల బకాయిలు పెట్టి రైతులకు ద్రాహం చేసిన జగన్ కూడా రైతుల సంక్షేమం గురించి మాట్లాడటం విచిత్రంగా ఉందని ఆయన విమర్శించారు అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి 20వేల చొప్పున 46.85 లక్షల కుటుంబాలకు అందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీని తమ కోటమే ప్రభుత్వం నిలబెట్టుకున్నామని ఆయన తెలిపారు ఉల్లే రైతులకు హెక్టార్కు 50 వేల మద్దతు ఒక రికార్డు 45.278 ఎకరాల్లో రూ 100 కోట్లు రాయలసీమ రైతులకు సాయం అందించామని ఆయన తెలిపారు మామిడి పంటకు కిలోకు నాలుగు రూపాయలు చొప్పున 200 కోట్లు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు బార్లీ పొగాకు రైతుల నుండి 20 మిలియన్ల కేజీలను కొనుగోలు చేసి వారికి 20073 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు కోకో గింజలకు కిలోకు 50 రూపాయలు చొప్పున 50 కోట్లు రైతులకు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు రైతు ద్రోహి ఎవరో ఇప్పుడు చెప్పండి? అని జగన్ రెడ్డిని ఆయన ప్రశ్నించారు.

# కష్టపడి చదివితే అనుకున్న ఆశయాన్ని సాధించవచ్చు:అన్నపరెడ్డి కోటిరెడ్డి

## -మైలవరం రెసోనన్స్ జూనియర్ కళాశాలలో కెరీర్ గైడెన్స్ పై అవగాహన







**మైలవరం,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** కష్టపడి చదివితే అనుకున్న ఆశయాన్ని సాధించవచ్చు అని లయన్ పాస్ట్ గవర్నర్, కెరీర్ గైడెన్స్ కోఆర్డినేటర్ అన్నపరెడ్డి కోటిరెడ్డి అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో శనివారం స్థానిక రెసోనన్స్ జూనియర్ కళాశాల, వివేకానంద, గౌతమ్ హైస్కూల్స్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన అన్నపరెడ్డి కోటిరెడ్డి మాట్లాడుతూ పట్టుదల, కృషి, క్రమశిక్షణ కలిగి ఉంటే ఏదైనా సాధించవచ్చు అన్నారు.చిన్న వయసు నుంచే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యం కోసం కృషి చేస్తే సాధించలేనిది ఉండదన్నారు. విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తద్వారా తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాస్తి వెంకటేశ్వరరావు, మైలవరం లైన్స్ పీఎస్టీలు చనుమోలు నాగభూషణం, శీలం రామిరెడ్డి, చలవాది హరీష్ కుమార్ గుప్తా, లైన్స్ సీనియర్ నెంబర్లు పి రాజారెడ్డి, లేళ్ల ఏడుకొండలు, లైన్స్ మెంబర్లు పులిపాటి శ్రీనివాసరావు, సంగు రాంప్రసాద్, డి కృష్ణమోహన్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగుల చవితికి మోపిదేవికి పోటెత్తిన భక్తజనం..







**మోపిదేవి/అవనిగడ్డ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు.శనివారం నాగుల చవితి పండుగను పురస్కరించుకుని అధికారుల అంచనాలను తలకిందులు చేస్తూ తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకునేందుకు బారులుతీరారు.స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ దంపతులు తెల్లవారుజామున రెండున్నర గంటల సమయంలో వల్మీక పూజా, స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు.అనంతరం మూడు గంటల నుంచి సాధారణ భక్తులకు దర్శనం కల్పించగా ఉదయం పది గంటల సమయానికే అధికారుల అంచనాలను తలకిందులు చేస్తూ వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు.స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలిరావడంతో కిలోమీటర్ దూరం వరకు క్యూలైన్లు కొనసాగాయి.పెరిగిన భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు అప్పటికప్పుడు సౌకర్యాలు ఏర్పాటు చేసి భక్తుల మన్ననలు పొందారు.భక్తుల రద్దీకి అనుగుణంగా సరిపడా సర్వీసులు ఏర్పాటు చేయడంలో ఆర్టీసీ అధికారులు వైఫల్యం కారణంగా భక్తులు కొంత ఇబ్బందికి గురయ్యారు.మచిలీపట్నం ఎంపి బాలశౌరి, ఢిల్లీలో ఏపి భవన్ కమీషనర్ అర్జునా శ్రీకాంత్ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.ఇదే విధంగా చల్లపల్లి మండలం యార్లగడ్డ గ్రామంలో కొలువుదీరిన పుట్టతీర్థం, నియోజకవర్గంలోని నాగపుట్టల వద్ద భక్తుల రద్దీ కొనసాగింది.

# కూటమి ప్రభుత్వ ముందుచూపుతో సాగర్ ఆయకట్టు చెరువులకు జలకళ



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ముందు చూపుతో నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ లోని ఆయకట్టు చెరువులు ముందుగానే సాగర్ వరద జలాలతో నిండి జలకళ వచ్చిందని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ చిట్టచివరి ప్రాంతమైన వేంపాడు మేజరుకు సాగర్ వరద జలాలు చేరుకున్న నేపథ్యంలో ఈరోజు ఉదయం బాపులపాడు మండలం, కొత్తపల్లి గ్రామంలోని వేంపాడు మేజర్ 39 కి.మీ. దగ్గర నుంచి పొట్లకాయకుంట చెరువుకు విడుదల అవుతున్న సాగర్ వరద జలాలను మడిచర్ల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ దేవినేని సత్యనారాయణ, బిళ్ళనపల్లి నీటి సంఘం అధ్యక్షులు కాకుమాను గోపి, బాపులపాడు మండలం టి.డి.పి. అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, కొత్తపల్లి గ్రామ టి.డి.పి. అధ్యక్షులు వల్లూరుపల్లి నాని లతో కలిసి పరిశీలించి సాగర్ జలాలకు పూలుజల్లి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఎన్.ఎస్.పి. ఉన్నతాధికారులతో మాట్లాడి విశేష కృషి చేయటం వలన నాగార్జునసాగర్ డ్యామ్ నుండి 290 కి.మీ. ప్రయాణించి ఎన్నో అవరోధాలను దాటి ఆయకట్టు చివరి ప్రాంతానికి సాగర్ వరద జలాలు వస్తున్నాయని, ఈ నీటిని వృధా కాకుండా ఆయకట్టులోని అన్ని చెరువులకు నింపుకోవటానికి ఆయకట్టుదారులు సహకరించాలని, భూగర్భ జలాలు పెంపొందించుకోవటానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మడిచర్ల డిస్ట్రిబ్యూటరీ కమిటీ పరిధిలోని దిగువన మడిచర్ల, వేల్పుచర్ల, కొక్కిరిపాడు, భోగాపురం నీటి సంఘాల పరిధిలోని ఆయకట్టు చెరువులను ఇంకా సాగర్ వరద జలాలు నింపవలసి వున్నందున కాలువకు పైనున్న ఆయకట్టు దారులు, నీటి సంఘాల ప్రతినిధులు, ఎస్.ఎస్.పి. అధికారులు, యు.టి.ల దగ్గర నీరు వృధా కాకుండా దిగువ ప్రాంతం చేరటానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పొట్లకాయకుంటకు చేరుకున్న సాగర్ వరద జలాలను నీటి సంఘాల ప్రతినిధులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి దీనికి సహకరించిన ఆయకట్టుదారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టుదారులు అక్కినేని రవికుమార్, పల్నాటి భాస్కరరావు, కోరం దానియేలు, ఎన్. ఎస్.పి. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.ఎస్.డి.జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# చెస్ పోటీల్లో త్రివిధ విద్యార్థిని ప్రతిభ



**నూజివీడు టౌన్,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** చెస్ పోటీల్లో త్రివిధ విద్యార్థిని ప్రథమస్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాస్ తెలిపారు. విస్సన్నపేట మండలం టి నరసాపురం లో తిరువూరు డివిజన్ స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన నక్కబోయిన గీతిక తిరువూరు డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. గీతికను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

# మలబార్ లో బ్రైడల్ జ్యువెలరీ షో. 24నుండి 27 వరకు..

**కాకినాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** మలబార్ గోల్డ్ & డైమండ్స్, తమ "బ్రైడల్ జ్యువెలరీ షోని మలబార్ గోల్డ్ & డైమండ్స్ కాకినాడ షోరూంలో ప్రారంభించారు. ఈ. "బ్రైడల్ జ్యువెలరీ షో 24 నుండి 27వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. విభిన్న సంస్కృతులు మరియు సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించబడతాయన్నారు. కొత్త పెళ్ళికూతురి అందచందాల నుండి పొందిన ప్రేరణతో విస్మయపరిచే ఆభరణాల సేకరణలను ఈ ప్రచారంలో భాగంగా మలబార్ గోల్డ్ & డైమండ్స్ ప్రదర్శిస్తోందని,ఈ "బ్రైడల్ జ్యువెలరీ షో సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు,వుంటాయని వినియోగదారులు ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు.



రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ని వారి నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసిన మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి. ఎంపీని సత్కరిస్తున్న మంత్రి పార్థసారథి

-విజయవాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :




# శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో ఘనంగా నాగులచవితి మహోత్సవాలు





**కాకినాడ,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** నాగులచవితి నాడు శివారాధన చేసేవారికి సర్వదోషాలు నివృత్తి అవుతాయని అలాగే ఆయురారోగ్య ఐశ్వర్యాలు ప్రసాదిస్తాయని బ్రహ్మశ్రీ పుల్లేటికుర్తి సుబ్రహ్మణ్య శివాచార్య పేర్కొన్నారు. స్థానిక రైల్వే న్యూ పోర్టు స్టేషన్ సమీపంలో ఉన్న వెంకటేశ్వరనగర్‌లో వెలసియున్న శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో నాగులచవితి పర్వదినోత్సవాలు ఆధ్యాత్మిక భక్తిశ్రద్ధల మధ్య అతి వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ పర్వదినోత్సవాన్ని ఆలయ ప్రధాన పురోహితులు బ్రహ్మశ్రీ పుల్లేటికుర్తి సుబ్రహ్మణ్య శివాచార్య శాస్త్రోక్త పద్ధతుల్లో ఘనంగా నిర్వహించారు. నాగులచవితి ప్రత్యేక సందర్భంగా స్వామివారికి పాలు, పన్నీరు, చందనం, పుష్పాలతో అభిషేకాలు చేసి, నూతన నాగ పూజలు సమర్పించగా ఆలయ ప్రాంగణం ఓం నమః శివాయ నినాదాలతో ఆలయ ప్రాంగణమ మార్మోగింది. ఈ సందర్భంగా మాట్లాడిన బ్రహ్మశ్రీ సుబ్రహ్మణ్య శివాచార్య నాగులచవితి పర్వదినం శ్రద్ధాభక్తులతో జరుపుకుంటే నాగదోషాలు నివారమవుతాయని, కుటుంబ సౌఖ్యం కలుగుతుందని శాస్త్రోక్తంగా పేర్కొన్నారు. గత అనేక దశాబ్దాలుగా ఆలయంలో ఈ పర్వదినం విశేషంగా జరుపుతూ వస్తున్నామని, ఇది నగరంలోని ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందని తెలిపారు. అదేవిధంగా మాజీ కార్పొరేటర్ ఒమ్మి బాలాజీ పాల్గొని, భక్తులందరికీ నాగుల చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్తీకమాసంలో స్వామివారికి ప్రత్యేక దీక్షాభిషేకాలు, సాయంత్రం అమ్మవారికి కుంకుమపూజ, ఆకాశ దీపారాధన నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని. చివరగా స్వామివారి దయ, కృపలు నగర ప్రజలందరిపై ప్రసరించాలని భక్తులు ప్రార్థించారు.ఈ కార్యక్రమం లో ఆలయ ట్రస్టు సభ్యులు వంకాయల సోమేష్, నీలిమ దంపతులు, వాకచర్ల మల్లేశ్వరరావు, సూర్యనారాయణమూర్తి, బుజ్జి, రిటైర్డ్ రైల్వే గార్డు రమేష్, మండవిల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడు విద్యార్థులు డిస్టిక్ చెస్ పోటీలకు ఎంపిక!



**నూజివీడు,అక్టోబరు 25 (వార్తాప్రభ) :** నూజివీడులోని బెతెస్డా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు చెందిన ఇద్దరు ప్రతిభావంతులైన విద్యార్థులు డివిజన్ స్థాయి చెస్ అండర్ 14 విభాగం పోటీల్లో విజయం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అక్టోబర్ 23వ తేదీన విసన్నపేట సమీపంలోని నర్సాపురం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన డివిజన్ స్థాయి చెస్ పోటీలలో ఈ ఘనత నమోదైంది. 6వ తరగతి విద్యార్థి నెరుసు చైతన్య సాయి తన ఆటతీరుతో ఆకట్టుకుని రెండవ స్థానం దక్కించుకున్నాడు. 8వ తరగతి విద్యార్థిని గంటా హేమమ్షిక అద్భుతంగా ఆడి మూడవ స్థానం సాధించింది. డివిజన్ స్థాయిలో ప్రతిభ కనబరచిన వీరిద్దరూ త్వరలో జరగనున్న జిల్లా స్థాయి చెస్ పోటీల్లో బెతెస్డా పాఠశాల తరఫున మరియు డివిజన్ తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. విద్యార్థుల విజయాలపై బెతెస్డా ఇంటిగ్రేటెడ్ స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ, వారికి అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయిలో కూడా విజయకేతనం ఎగురవేయాలని ఆకాంక్షించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188